بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7

సంచిక : 37

వార్షిక చందా 600/-రూ॥

15 సెప్టెంబర్ 2022 క్రీ, శ. 18 సఫర్ 1444 హి,ఖ. 15 తబూఖ్ 1401 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ عَمِلُوا السَّیِّاٰتِ ثُمَّ تَابُوۡا مِنۡۢ بَعۡدِہَا وَاٰمَنُوۡۤا ۫ اِنَّ رَبَّکَ مِنۡۢ بَعۡدِہَا لَغَفُوۡرٌ رَّحِیۡمٌ ○

**అనువాదం:** దుష్కార్యములు చేసి, తరువాత పశ్చత్తప్తులై క్షమాపణ గోరి, విశ్వాసమును అవలంభించిన వారికి నీ ప్రభువు దీని తరువాత కూడ సర్వ ప్రదాత, పరమ కారుణ్య మూర్తి.

**(ఆరాఫ్: 154).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

ఆత్మ సంతృప్తి ఎక్కడ లభిస్తుందనే విషయం ఈ ప్రపంచీకులకు తెలిసినచో ఎంత బాగుండేదో. నిజానికి అట్టి సంతృప్తి ఖుర్ఆన్ లో కేవలం ఖుర్ఆన్‌లోనే ఉన్నదనే విషయాన్ని ఒకరోజు తప్పకుండా తెలుసుకుంటారు.

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

నాకు కనిపించునదేమనగా, నేడు ప్రపంచీకులందరు ఖగోళ శాస్త్ర విజ్ఞానం వైపే ఎక్కువగా శ్రద్ధను చూపుతున్నారు. పాశ్చత్య పరిశోదకులు తమ నూతన ఆవిష్కరణల ద్వారా, పరికరాల ద్వారా ప్రపంచాన్నే విస్మయింప జేస్తున్నారు. ముసల్మానులు కూడ తమ ఉన్నతికి, అభ్యుదయానికి దురదృష్టవశాత్తు ఈ మార్గాన్నే ఎంచుకున్నారు. పాశ్చత్యులను వారు తమ మార్గదర్శకులుగా ఎంచుకున్నారు. యూరప్ విధానాలను అనుసరించడాన్ని గర్వంగా భావిస్తున్నారు. ఇది నేటి నూతన భావాలు గల ముసల్మానుల పరిస్థితి. ఇకపోతే తమను తాము అనాధి విధానల ముసల్మానులుగా చెప్పుకునేవారు, తమను తాము ఇస్లాం ధార్మిక రక్షకులుగా ప్రకటించుకునేవారిని చూసినచో, వారి పూర్తి జీవితాన్ని క్షుణ్ణముగా పరిశీలించి సంక్షిప్తముగా తెల్పదలచినచో వారు కేవలం అరబి వ్యాకరణంలోనే తలమునకలై, వాదోపవాదనలు చేస్తూ ఉండిపోయారని, జ్వాల్లీన్ అనే పద ఉచ్చరణ మరియు భావనలోనే కొట్టుమిట్టాడు తున్నారని చెప్పవచ్చును. అంతేగాని ఖుర్ఆన్ షరీఫ్ వైపు వారికి ఏ మాత్రం శ్రద్ధ లేదు. మనస్సును పవిత్రం చేసుకోవాలనే ఆలోచనలు లేనప్పుడు వారికి శ్రద్ధ ఎలా కల్గుతుంది.

ఆః ఒక వర్గం వారు మాత్రం తమ మనస్సులను పవిత్రం చేసుకున్నామని వాగ్దానాలు చేస్తున్నారు. ఆ వర్గం సూఫీలకు, ఆస్థాన విద్వాంసులకు చెందిన వర్గం. కాని వారు కూడ ఖుర్ఆన్ షరీఫ్‌ను వదిలి వేశారు. స్వయం రూపొందించుకున్న విధానాలను అనుసరించడం ప్రారంభించారు. కొందరు తమను తాము చికటి అలముకున్న గదులకే పరిమితం చేసుకుంటారు. కొందరు ఇల్లల్లాహు అనే నినాదాన్ని స్మరిస్తుంటారు. కొందరు ఆత్మలు, ఏకగ్రతలు, ఊదులు, బాగుచేయడాలు వంటి వాటిని ఎంచుకున్నారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నిరూపించబడని ఎన్నో విధానాలను అనుసరిస్తున్నారు. ఖుర్ఆన్ కరీం గాని, ప్రవక్తలు గాని ఎన్నడు ఇలాంటి విధానాలను అనుసరించలేదు. బోధించలేదు. కావున గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మానవుడు తనలో పవిత్రతను అలవర్చుకోనంత వరకు , మనస్సును పరిశుద్ధం చేసుకోనంత వరకు ఖుర్ఆన్ షరీఫ్ యొక్క విశిష్టతలు మరియు విజ్ఞానంలు వారికి అర్థంకావు. ఖుర్ఆన్‌కరీంలో మానవ ఆత్మ సేద తీరు విజ్ఞానం, విధానాలు ఉన్నాయని గమనించాలి.

ఆత్మ సంతృప్తి ఎక్కడ లభిస్తుందనే విషయం ఈ ప్రపంచీకులకు తెలిసినచో ఎంత బాగుండేదో. నిజానికి అట్టి సంతృప్తి ఖుర్ఆన్ లో కేవలం ఖుర్ఆన్‌లోనే ఉన్నదనే విషయాన్ని ఒకరోజు తప్పకుండా తెలుసుకుంటారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 385, ప్రచురణ ఖాదియాన్ 2018)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2085) హజ్రత్ సమ్రా బిన్ జందబ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు. ఈ రోజు రాత్రి నేను ఇద్దరు వ్యక్తులను కలలో చూశాను. వారు నా వద్దకు వచ్చి, నన్ను ఒక పవిత్రమైన నగరానికి తీసుకవెళ్ళారు. మేము వెళ్ళుచుండగా మధ్యలో ఒక రక్తపు నది వచ్చింది. ఆ నది ఒడ్డున ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు. అతని ముందు కొన్ని రాళ్ళున్నాయి. మరొక వ్యక్తి నది మధ్యలో ఉన్నాడు. అతడు నదిలో నుండి ఒడ్డుకు వస్తుండగా నది ఒడ్డున నిలబడిన వ్యక్తి అతని ముఖముపై రాళ్ళు విసురుతున్నాడు. అతడు మరల నది మధ్యలోకే వెళ్ళాడు. ఆ వ్యక్తి బయటికి రావడానికి ఎప్పుడు ప్రయత్నించిన కూడ ఒడ్డున ఉన్న వ్యక్తి అతని ముఖముపై రాళ్ళు విసిరేవాడు. ఫలితముగా అతడు మరల మధ్యలోకి వెళ్ళేవాడు. ఆ దృశ్యాన్ని చూసి ఇలా ఎందుకు జరుగుతుంది? అని నేను అడిగాను. అందుకు నా వెంటఉన్న వ్యక్తి నది మధ్యలో ఉన్నది వడ్డీవ్యాపారి అని సమాధానం ఇచ్చాడు.

(2092) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక దర్జీరాలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విందుకు ఆహ్వానించింది. హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. నేను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఆ విందుకు వెళ్ళాను. ఆవే రొట్టెలు మరియు సోరకాయ, మాంసంలను కలిపి షోరవాగా వండిన వంటతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విందు నిచ్చారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూస్తున్నాను. హుజూర్ (స) పళ్ళెములో ముందుగా సోరకూయ ముక్కలతో భోజనంను ప్రారంభించారు. (హజ్రత్ అనస్ రజి ) ఇలా తెలిపారు: ఆ రోజు నుండి నేను కూడ సోరకాయ కూరను ఇష్టపడుతూ వచ్చాను. (బుఖారి కితాబుల్ బుయూఉ సంపుటి4, ప్రచురణ 2008).

ఇక్కడ కుల్లి షైయిన్ అనగా ఆధ్యాత్మిక ప్రగతికి దొహదపడునట్టి సామాగ్రి మాత్రమే. ఒక వేళ ఎవరైన కొన్ని సమస్యలకు పరిష్కారం హదీస్‌లలో లభించునని ఎవరైన పలికినచో అందుకు సమాధానమేమనగా వాటికి సంబంధించిన విధానాలన్నియు పవిత్ర ఖుర్ఆన్‌లోనే పేర్కొనబడ్డాయి.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు అన్నహల్ అధ్యాయపు 93వ సూక్తి వలా తకూను కల్లతి నఖజత్ ఘజలహా మిమ్ బఅది ఖువ్వతిన్ అన్‌కాసన్ తత్తఖిజూన అయిమానకుం దఖలన్ బయినకుం అన్ తకూన ఉమ్మతున్ హియ అర్‌బా మిన్ ఉమ్మతిన్ ఇన్నమా యబ్‌లూకు ముల్లాహు బిహి వల యుబయ్యి నన్న లకుం యౌమల్ ఖియామతి మా కుంతుం ఫిహీ తఖ్‌తలిఫూన్‌ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

ఈ సూక్తిని ఒక క్రొత్త ఆంశంగా కూడ ప్రస్తావించవచ్చును. లేదా గత సూక్తి యొుక్క ఆంశవు భాగముగా కూడ చెప్పుకోవచ్చును. ఒకవేళ గత సూక్తి యొక్క ఆంశంగా భావించినచో ఈ సూక్తి యొక్క అర్థమేమనగా, పరస్పరం చేసుకున్న ఒప్పందాలకు అనుగుణముగా పూర్తి స్థాయిలో నడుచుకోవాలి. ఒకవేళ మీరు ఆ ఒప్పందాలకు భిన్నముగా నడుచుకున్నచో అల్లాహ్ తాలా పటిష్టం చేసిన మీ సమాజ పునాదులు నాశనమైపోతాయి. ఆపై ఒకరు మరొకరివట్ల విశ్వాసాన్ని కోల్పోతారు.

ఒప్పందాలకు అనుగుణముగా నడుచుకోవడం జాతి సమఖ్యతకు చాలా ముఖ్యం. ఎందుకనగా సమాజ స్థాపన ఒకరు మరొకరి పట్ల వ్యవహరించే విధానాలపై ఆధారపడి ఉంటుంది. ఒప్పందాలకు విలువనిచ్చి వాటికి అనుగుణముగా నడుచుకున్నంత వరకే మంచి మర్యాదలు ఉంటాయి. ప్రజలు ఒప్పందాలను ఉల్లంఘించినప్పుడు ముందుగా అయిష్టత ఆ తరువాత వ్యతిరేకత ఏర్పడుతుంది. ఒక వ్యక్తి యొక్క తప్పుడు విధానం వలన సమాజంలో ఉన్నటు వంటి వందలాది ప్రజలు సమాజ పరమైన ప్రయోజనాలను కోల్పోవలసి వస్తుంది. కావున మానవుడు సాధ్యమైనంత వరకు తమ వాగ్దానాలను, ఒప్పందాలను పూర్తి చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నించాలి. తద్వరా నమ్మకం, విశ్వాసం కల్గుతుంది. ప్రజలు ఇష్టంతో, అభిమానంతో ఒకరు మరొకరికి సహకరించు కోవడం కోసం ముందుకు వస్తారు. తద్వార సమాజం కూడ అభివృద్ధి చెందుతుంది.

వ్యక్తిగత వాగ్దానాలే గాకుండా సమాజ పరమైన వాగ్దానాలు కూడ ఉంటాయి. అనగా సమాజ అభ్యున్నతి కొరకు ప్రజలు ఒక వ్యక్తి చేతిలో వాగ్దానాలు చేస్తుంటారు. దాని పేరే ఖిలాఫత్. ఆ వాగ్దానం కూడ ఖిలాఫత్ లో మమేకమై ఉంది. ఈ సూక్తిలో ఆ ఆంశాన్ని గూర్చి కూడ సూచించడం జరిగింది. ఇలా తెలిపాడు. అల్లాహ్ తాలా మీకంటూ ఒక సమాజాన్ని ఏర్పాటు చేశాడు. ఒక వ్యవస్థను ఏర్పాటు చేశాడు. వీరు ఆ వ్యవస్థలను అనుసరిస్తాము అని వాగ్దానాలు చేశారు. కావున ఒకమీదట మీరు అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. లేనిచో మీ త్యాగాల వలన ఇస్లాంకు లభించిన వైభవం కనుమరుగు అవుతుంది. ఆ తరువాత మరల నూతనంగా కష్టపడవలసి ఉంటుంది. ఇక్కడొక చాలా గొప్ప రాజకీయ తంత్రంను తెల్పడం జరిగింది. కొంత మంది విభేదించడం వలన వ్యవస్థలన్ని చిన్నా భిన్నమైపోతుంటాయి. సమాజ కృషి మొత్తం నీరు కారిపోతుంది.

**ఈ సంచికలోని ఆంశాలు:**

1⇔ జుమా ప్రసంగం 22 జులై 2022 ............ 2వ పేజిలో.

2 ⇔ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విద్యా నిధులలో కొన్ని సూచనలు వారి వచనాల ఆధారముగా .........8వ పేజిలో.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఈరానీయులతో చేయబడిన యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను అని నేను గత జుమా ప్రసంగంలోనే తెలిపాను. ఈ క్రమంలోనే ఒక యుద్ధంను గూర్చి ప్రస్తావించబడును. ఆ యుద్ధంను జాతుల్ సలాసీల్ లేదా కాజిమా అనే పేర్లతో పిలుస్తుంటారు. ఈ యుద్ధం హిజ్రి 12 వసంవత్సరము మెహర్రం మాసంలో జరిగింది.

అల్లామా తిబ్రీతన గ్రంథంలో హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఈ యుద్ధాన్ని గూర్చి సంక్షిప్తముగా పేర్కొన్నారు. ఆ తరువాత వారు ఇలా పేర్కొన్నారు. హజ్రత్ అబబూకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఉబుల్లాహ్ విజయాన్ని గూర్చి సాధరణముగా చరిత్రకారులు సరైన కథనాలకు భిన్నముగా పేర్కొన్నారు. ఎందుకనగా హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హిజ్రి 14 వసంవత్సరంలో హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ రజి చేతుల మీదుగా ఉబుల్లా విజయం లభించింది.

ఈరానీ సైనికుల ఉత్సాహం, ఉద్రేకం మరియు ముసల్మానుల బలహీన స్థితులను గూర్చి ఒక చరిత్రకారుడు ఈ విధముగా వ్రాసాడు: ఈరానీయుల సైన్యంలో ముందుగా క్రైస్తవులు దాడి చేశారు. కాని వారి నాయకుడు మాలిక్ బిన్ ఖైస్ మరణించడంతోనే వారి పాదాలు పట్టు తప్పాయి, వారిని భయం పట్టుకుంది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 జులై 2022, (22 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ఈ రోజు హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఈరానీయులతో చేయబడిన యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను అని నేను గత జుమా ప్రసంగంలోనే తెలిపాను. ఈ క్రమంలోనే ఒక యుద్ధంను గూర్చి ప్రస్తావించబడును. ఆ యుద్ధంను జాతుల్ సలాసీల్ లేదా కాజిమా అనే పేర్లతో పిలుస్తుంటారు. ఈ యుద్ధం హిజ్రి 12 వసంవత్సరము మెహర్రం మాసంలో జరిగింది. ఈ యుద్ధం మూడు పేర్లతో పిలువబడుతుంది. జాతుల్ సలాసీల్, కాజిమా యుద్ధం, హఫీర్ యుద్ధం. ఈ యుద్ధానికి జాతుల్ సలాసీల్ అనగా గొలుసుల యుద్ధం అని పేరు రావడానికి గల కారణమేమనగా, అరబి భాషలో గొలుసును సలాసలతు అని అంటారు. అదే బహువచనాన్ని సలాసీల్ అని అంటారు. ఈ యుద్ధంలో ఈరానీ సైనికులు యుద్ధం నుండి ఎవరు కూడ పారిపోకూడదనే ఉద్దేశంతో ఒకరినొకరు గొలుసులతో బంధించుకున్నారు. జాతుల్ సిలాసీల్ యుద్ధాన్ని వచ్చిన ఈ పేరును కొందరు చరిత్ర కారులు ఏకీభవించడం లేదు. ముసల్మానులు మరియు ఈరానీయులు కాజిమా ప్రాంతంలో ఈ యుద్ధాన్ని చేశారు. అందుకే ఈ యుద్ధాన్ని కాజిమా యుద్ధం అని కూడ పిలుస్తారు. ఈ కాజిమా నగరం బస్రా నుండి బెహ్రైన్‌కు వెళుౣచుండగాసైఫ్ అనే సముద్రపు ఒడ్డున ఉన్నటు వంటి నగరం ఇది.

(సీరత్ సయ్యదినా సిద్దీఖ్ అక్బర్ రజి ఉస్తాద్ ఉమర్ అబూన్నసర్ పుట 664) (సేకరణ అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 239, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) ( అబూబకర్ సిద్దీఖ్ అక్బర్ రజి రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం షేఖ్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్ పుట 272, ఇల్మే వ ఇర్ఫాన్ పబ్లిషర్ లాహోర్ 2004)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 488)

హఫీర్ ప్రాంతంలో ఈ యుద్ధం జరిగినందున ఈ యుద్ధానికి హఫీర్ యుద్ధమని పేరు పడింది.

(అస్సిద్దీఖ్ రజి పుట 127, రచయిత ప్రొఫేసర్ అలీ ముహ్సన్ సిద్దీఖీ)

ముసల్మానులకు ఈ యుద్ధంలో సైన్యాధ్యక్షుడిగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి కొనసాగారు. ఈరానీయుల వైపు నుండి సైన్యాధ్యక్షుడిగా హుర్‌ముజ్ కొనసాగారు. ముససల్మానుల సైనిక బలం 18000లు ఉండేది. (తారీఖే తిబ్రి, పుట 309, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

గత జుమా ప్రసంగంలో తెల్పబడినట్లుగా హుర్‌ముజ్ ఈరానీయుల తరుపున ఈ ప్రాంతాన్ని పాలించేవాడు. వంశపరంగా, సంతాన పరంగా, గౌరవ మర్యాదల పరంగా ఈరాన్‌కు చెందిన ఇతర పాలకుల కంటే చాలా గొప్పవాడిగా పేరు ప్రఖ్యాతలు గలవు. ఈరానీయులలో గౌరవనీయులు సాధారణ టోపిలకు బదులుగా ఖరీదైన టోపీలను ధరించేవారు. వంశం పరంగా, జన్మ పరంగా, గౌరవ మర్యాదల పరంగా ఏ వ్యక్తి ఎంతటి స్థాయిని కల్గియుంటాడో అతడు అంతే స్థాయికి చెందిన ఖరీదైన టోపిని ధరించేవాడు. అన్నిటికంటే చాలా ఖరుదైన టోపి ఒక లక్ష దిర్హముల విలువైన టోపి. ఈ టోపిని చాలా ఉన్నతమైన కుటుంబానికి చెందిన, గౌరవ మర్యాదలు గల కుటుంబీకులు మాత్రమే ధరించేవారు. కావున హుర్ ముజ్ కూడ ఒక లక్ష దిర్హముల విలువ చేయు టోపిని హుర్ ముజ్ ధరించేవాడు అంటే అతని స్థాయి ఎంత గొప్పదో ఇక్కడ అర్థం చేసుకోవచ్చును.

ఈరానీయుల దృష్టిలో అతనికి చాలా గౌరవం ఉండేది. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. కాని ఇరాక్ సరిహద్దు ప్రాంతాలలో ఉండే అరబ్‌లు మాత్రం అతనిని చాలా ద్వేషించేవారు. అందుకు కారణం ఈరాన్ సరిహద్దు ప్రాంతాలలో ఉన్న అరబ్‌లను ఇతర పాలకులకంటే ఈ హుర్‌ముజ్‌యే ఎక్కువ హింసించేవాడు, కఠినముగా చూసేవాడు. అరబ్‌లు అనగా ఇస్లాంను స్వీకరించని అరబ్‌లు అతనిని ఎంతగా ద్వేషించేవారనగా, ఇతర వ్యక్తుల దుష్టత్వాన్ని చెప్పడానికి హుర్‌ముజ్ పేరును ఉదాహరణగా ప్రస్తావించేవారు. ఈ క్రమంలోనే ఫలాన వ్యక్తి హుర్‌ముజ్ కంటే ఎక్కువ దుష్టుడు. ఫలాన వ్యక్తి హుర్‌ముజ్ కంటే ఎక్కువ దుర్మార్గుడు. నీచుడు. ఫలాన వ్యక్తి హుర్‌ముజ్ కంటే ఎక్కువ ద్రోహి అని కూడ చెప్పుకునేవారు. ఈ కారణం చేతనే అరబ్‌లు హుర్‌ముజ్‌పై పదే పదే దాడులు చేసేవారు. మరోవైపు భారతదేశానికి చెందిన సముద్రజాతుల దాడులను కూడ హుర్‌ముజ్ ఎదుర్కొనేవాడు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి హైకల్ అనువాదం, పుట 263-270)

మొత్తానికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి యమామ నుండి బయలు దేరుటకు ముందు హుర్‌ముజ్‌కు లేఖ వ్రాసారు. వారు రజి తమ లేఖలో ఈ విధముగా వ్రాసారు: అమ్మాబాఅదు: విధేయతను అవలంభించుము. ఫలితముగా నీవు సురక్షితముగా ఉంటావు. లేదా నీకు మరియు నీ జాతి ప్రజల కోసం అభయాన్ని యాచించుము. జిజియా చెల్లిస్తానని అంగీకరించుము. లేనిచో నిన్ను నీవు తప్ప మరెవరు కూడ కించపర్చరు.

నీవు జీవితాన్ని ఎంతగా ప్రేమిస్తున్నావో అంతకంటే ఎక్కువగా మరణాన్ని ప్రేమించే జాతిని నేను నీవైపు తీసుకవచ్చాను. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 309, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌ఋత్ 2012)

హజ్రత్ ఖాలిద్ రజి లేఖ హుర్‌ముజ్‌కు చేరుకోగా, కిస్రాకు చక్రవర్తి అయినా అర్దషేర్‌కు సమాచారాన్ని అందించి సైనిక బలగాలను సిద్ధం చేశాడు. వారిలో చాలా వేగంగా ప్రయాణించే ఒక సైనిక పటాలమును తీసుకొని హజ్రత్ ఖాలిద్ రజిను వెంటనే అడ్డుకోవడం కోసం కాజిమా ప్రాంతానికి చేరుకున్నాడు. అతడు తన గుర్రపు సైన్యానికంటే ముందుకే వెళ్ళాడు. కాని ఆ మార్గంలో అతనికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి కనిపించలేదు. పైగా ముసల్మానుల సైన్యం హఫీర్ ప్రాంతంలో ఏకమైనట్లుగా అతనికి సమాచారం అందింది. అందుకని అతడు వెంటనే వెనుదిరిగి హఫీర్ వైపు బయలుదేరినాడు. మక్కా నుండి బస్రాకు వెళ్ళుచున్న మార్గంలో వచ్చే మొదటి బసప్రాంతమే హఫీర్. అక్కడికి చేరుకోవడంతోనే తన సైన్యాన్ని క్రమబద్దీకరించాడు. హుర్‌ముజ్ తన కుడి, ఎడమలకు తన సోదరులను నియమించుకున్నాడు. ఆ ఇరువురి సోదరుల పేర్లు ఖుబాజ మరియు అనూషజానలుగా పేర్కొనబడ్డాయి. ఈరానీయులు తమను తాము గొలుసులతో బంధించుకున్నారు. ఈ కథనములో ఈ ఆంశాన్నే పొందుపర్చడం జరిగింది. అనగా ఈ విధానాన్ని తిరస్కరించు వారు ఈ విధానాన్ని అనుసరించు వారిని చూసి మీకు మీరుగా మిమ్ములను శత్రువులకు గొలుసులతో బంధించుకొని

అప్పగించుకుంటున్నారు కదా! ఇలా చేయకండి, ఇది దుష్ఫలితాలనిస్తుంది అని అన్నారు. అందుకు వారు సమాధానంగా గొలుసులు బంధించుకోని వారితో ఇలా అన్నారు. మీరు యుద్ధ మైదానం నుండి పారిపోవుటకు సిద్ధముగా ఉన్నారనే విషయం మాకు తెలిసింది. మొత్తానికి హుర్‌ముజ్ హాఫీర్ చేరుకున్నాడని తెలియగానే హజ్రత్ ఖాలిద్ రజి తన సైన్యాన్ని తీసుకోని కాజిమా వైపు బయలుదేరినారు.

ఈ విషయం హుర్‌ముజ్‌కు తెలియగానే హుర్ ముజ్‌కూడ వేగంగా కాజిమా వైపు పరుగెత్తాడు. అక్కడికి చేరుకొని స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాడు. హుర్‌ముజ్ అతని సైనికులు నీటి చెలిమలను వశపర్చుకున్నారు. కాని హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఆ ప్రాంతానికి చేరుకోగా వారిని నీటి రహిత భూభాగమే మిగిలింది. ప్రజలు ఈ విషయాన్ని గూర్చి ఫిర్యాదు చేశారు. హజ్రత్ ఖాలిద్ రజి గారి పిలుపు నిచ్చు వ్యక్తి ఈ విధముగా చాటింపు చేశాడు. అనగా అందరు క్రిందికి దిగండి, మీ సామాగ్రిని క్రిందికి దించండి. నీటి కోసం మీరు మీ శత్రువులతో పోరాడండి. ఎందుకనగా దేవుని ప్రమాణం! ఇరు వర్గాలలో ఎవరైతే ఎక్కువ నిలకడగా ఉంటారో, ఎక్కువ గౌరవనీయులో వారికే నీటిపై ఆధిపత్యం లభిస్తుంది. ఈ ప్రకటన వినగానే అందరు క్రిందికి తమ తమ సామాగ్రిని దించారు. గుర్రపు సైనికులు గుర్రాలపైనే ఉన్నారు. కాలినడకన వచ్చిన సైనికులు ముందుకు కదిలారు. శత్రువులపై దాడులు చేశారు. ఇరువైపుల యుద్ధం ప్రారంభమైంది. అంతలోనే అల్లాహ్ తాలా ఒక మబ్బును పంపించాడు. ఆ మబ్బు ముసల్మాను సైనికుల వెనుకాల వర్షాన్ని కురిపించింది. ఫలితముగా ముసల్మానులకు బలం చేకూరింది. హుర్‌ముజ్ హజ్రత్ ఖాలిద్ రజికు కోసం ఒక పన్నాగాన్ని సిద్ధం చేశాడు. అతడు తన సైనికులతో ఇలా అన్నాడు. నేను ఖాలిద్‌ను ఒంటరిగా నాతో యుద్ధం చేయమని పిలుస్తాను. ఆ తరువాత నేను అతనిని మాటలలో పెడుతాను మీరు వెనుక నుండి ఒక్కసారిగా హజ్రత్ ఖాలిద్ రజిపై దాడి చేయండి అని చెప్పాడు. ఆ తరువాత హుర్‌ముజ్ యుద్ధ మైదానంలోకి దిగాడు. హజ్రత్ ఖాలిద్ రజి తమ గుర్రంపై నుండి క్రిందికి దిగారు. ఆపై హుర్‌ముజ్ కూడ తన గుర్రంపై నుండి క్రిందికి దిగాడు. హజ్రత్ ఖాలిద్ రజిను పోటికి రమ్మని పిలిచాడు. హజ్రత్ ఖాలిద్ రజి నడుస్తూ అతని వద్దకు చేరుకోగా ఇరువురు పోటి పడ్డారు. ఇరువైపుల నుండి ఖడ్గాలు తలపడుతున్నాయి. హజ్రత్ ఖాలిద్ రజి హుర్‌ముజ్‌ను ఒడిసిపట్టుకున్నాడు. అంతలోనే హుర్‌ముజ్ సైనికులు మోసపూరితముగా వ్యవహరిస్తూ హజ్రత్ ఖాలిద్ రజిపై దాడి చేస్తూ వారి రజి ని చుట్టు ముట్టారు. ఒక్కొక్కరుగా యుద్ధం చేస్తున్నప్పుడు ఇతరులు దాడి చేయకూడదు. కాని అతని సైన్యం వారిపై దాడి చేసింది. అయినా కూడ హజ్రత్ ఖాలిద్ రజి హుర్‌ముజ్‌ను మట్టుబెట్టాడు.

హజ్రత్ ఖఅఖాఅ బిన్ అమర్ రజి ఈరానీయుల ఈ మోసపూరిత వ్యవహారంను చూడగానే వెంటనే హుర్‌ముజ్ సైనికబృందంపై దాడి చేసి వారిని తమ ఆధీనంలోకి తీసుకొని అందరిని హతమార్చారు. ఈరానీయులు యుద్ధంలో ఓడిపోవడంతో పారిపోయారు. అలా పారిపోవు వారిలో ఖుబాజ్ మరియు అనూషజానలు కూడ ఉన్నారు. ముసల్మానులు రాత్రివేళలో ఈరానీయులను వెంబడించారు. నేడు బస్రా నగరం వెలిసిన ఫరాత్ నది యొక్క పెద్ద వంతెన వరకు ఈరానీయులను దొరికిన వారిని దొరికినట్లుగా హతమార్చారు. యుద్ధం పూర్తిగా ముగిసిన తరువాత హజ్రత్ ఖాలిద్ రజి యుద్ధ సంపదను ఏకం చేయించారు. అందులో ఒక ఒంటె బరువుకు సమానముగా గొలుసులు ఉన్నాయి. వాటి బరువు ఒక వెయ్యి రతల్ అనగా గొలుసుల బరువు 375 కిలోలు ఉన్నది. హజ్రత్ అబూబకర్ రజి వైపు పంపిన యుద్ధ సంపదలో హుర్‌ముజ్‌కు చెందిన ఒక లక్ష రూపాయల విలువ చేయు టోపి కూడ ఉన్నది. ఆ టోపి వజ్రవైదుర్యాలతో అలంకరించి యున్నది. హజ్రత్ అబూబకర్ రజి ఆ టోపిని హజ్రత్ ఖాలిద్ రజికు బహుకరించారు. హజ్రత్ ఖాలిద్ రజి విజయపు శుభవార్తను మరియు యుద్ధ సంపదలోని 5వ భాగాన్ని, ఒక ఏనుగును మదీనాకు పంపించారు. నలువైపుల ఇస్లామీయ సైన్యం విజయాన్ని సాధిస్తున్న సమాచారాన్ని కూడ పంపారు. జిర్ ఇబ్నూ కులైబ్ 5వ భాగాన్ని మరియు ఏనుగును తీసుకొని మదీనాకు చేరుకున్నారు. మదీనా వాసులకు అంతకు ముందు ఎన్నడు ఏనుగును చూసే అవకాశం లభించలేదు. మదీనా వారే కాదు. అరబ్ ప్రజలందరిలో ఏ ఒక్కరు కూడ అబ్రహా తీసుకవచ్చిన ఏనుగుల సైన్యంను కాకుండా మరెన్నడు కూడ ఏనుగులను చూడలేదు. ప్రజలందరికి ఏనుగును చూపించడం కోసం మదీనా నగరం మొత్తం త్రిప్పి చూపించుచుండగా వృద్ధ మహిళలు ఆ ఏనుగును చూసి చాలా ఆశ్చర్యపోయారు. ఆపై ఇలా అన్నారు. మేము చూస్తున్న ఈ జంతువు కూడ దేవుని సృష్టిలో భాగమేనా? అని అడుగసాగారు. దానిని ఒక కల్పిత జంతువుగా భావించసాగారు. ఆ ఏనుగును హజ్రత్ అబూబకర్ రజి జిర్ ద్వారనే మరల హజ్రత్ ఖాలిద్ రజి వద్దకు పంపారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 309-310, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(సయ్యదినా అబూబకర్ సిద్ధీఖ్ రజి డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి పుట 404-405) (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ అక్బర్ హైకల్ పుట 271-273) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 319, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్) (లుఘతుల్ హదీస్ రతల్, సంపుటి 2, పుట 121)

ఈ యుద్ధంలో ముసల్మానులు విజయం సాధించడానికి గల ముఖ్య కారణం హజ్రత్ అబూబకర్ రజి ఇరాక్‌కు చెందిన అరబ్ రైతులను మచ్చిక చేసుకోవాలని తెల్పినటు వంటి వ్యూహం. హజ్రత్ ఖాలిద్ రజి ఆ వ్యూహాన్ని చాలా కఠినముగా ఆచరించారు. ఆ వ్యూహంలో భాగంగానే వారు రైతులకు ఎలాంటి హాని తలపెట్టలేదు. వారు ఉన్నచోటనే వారికి స్థావరాలను కల్పించారు. చిన్న పాటి జిజియా తప్పమరేలాంటి పన్నులను వారి నుండి వసూలు చేయలేదు. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 272, అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్ ఇల్మ్‌వ ఇర్ఫాన్ పబ్లిషర్స్ లాహోర్ 2004)

జాతుల్ సలాసిల్ యుద్ధంలో పాల్గొన్న ప్రతి ఒంటెగల సైనికుడికి వెయ్యి దిర్హములు మరియు కాలినడన పాల్గొన్న సైనికుడికి అందులో 3వ భాగాన్ని బహుమానంగా చెల్లించారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 311, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

కాజిమ యుద్ధం తరువాత కాలంలో చాలా వరకు ప్రయోజనకరంగానే నిలిచింది.

ఈ యుద్ధం ముసల్మానుల కన్నులను తెరిపించింది. పైగా వారు చాలా కాలం నుండి ఈరానీ సామ్రాజ్యంను గూర్చి ఎంతో గొప్పగా వింటూ వచ్చారు. వారి పూర్తి సామర్థ్యంను ఉపయోగించిన కూడ ఒక చిన్నపాటి సైన్యం ముందు నిలబడలేక పోయారు. ఈ యుద్ధంలో లభించిన యుద్ధ సంపదను చూసినచో ఆ ఎన్నడు ఊహించనంత సంపద వారి చేతికి జిక్కింది. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ అక్బర్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 272, అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్ ఇల్మ్ వ ఇర్ఫాన్ పబ్లీషర్ లాహోర్ 2004)

మరల ఉబుల్ల యుద్ధం ప్రస్తావన. ఈ యుద్ధం హిజ్రి 12వ సంవత్సరంలో జరిగింది. హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ ఖాలిద్ రజితో ఉబుల్లా ప్రాంతం నుండి ఇరాక్‌తో యుద్ధం ప్రారంభించమని ఆదేశించారు. ఆ ప్రాంతం ఫార్షియన్ గల్ఫ్ దేశాలకు సరిహద్దు ప్రాంతం. భారతదేశం మరియు సింధు ప్రాంతాలకు ఇరాక్ వ్యాపారస్థులు వచ్చేటప్పుడు ముందుగా ఈ ఉబుల్లా ప్రాంతంలోనే బసచేసేవారు. ఉబుల్లాహ్ యొక్క విజయంను గూర్చి రెండు రకాల కథనాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఈ విధముగా గలదు: ముసల్మానులు ఉబుల్లాహ్ ప్రాంతాన్ని మొట్ట మొదట హజ్రత్ అబూబకర్ రజి కాలంలో జయించారు. కాని తరువాత ఈ ప్రాంతం మరల ఈరానీయుల ఆధీనంలోకి వెళ్ళిపోయింది. హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ముసల్మానులు పూర్తి స్థాయిలో ఈ ప్రాంతాన్ని వశపర్చుకున్నారు. రెండవ కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఈ ప్రాంతం జయించబడింది. (హజ్రత్ అబూబకర్ సిద్ధీఖే అక్బర్, హైకల్ పుట 269)

మొత్తానికి అల్లామా తిబ్రీతన గ్రంథంలో హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఈ యుద్ధాన్ని గూర్చి సంక్షిప్తముగా పేర్కొన్నారు. ఆ తరువాత వారు ఇలా పేర్కొన్నారు. హజ్రత్ అబబూకర్ రజి ఖిలాఫత్ కాలంలో ఉబుల్లాహ్ విజయాన్ని గూర్చి సాధరణముగా చరిత్రకారులు సరైన కథనాలకు భిన్నముగా పేర్కొన్నారు. ఎందుకనగా హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హిజ్రి 14 వసంవత్సరంలో హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ రజి చేతుల మీదుగా ఉబుల్లా విజయం లభించింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 310, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)

ఇతర చారిత్రక గ్రంథాలలో ఉబుల్లా యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొనబడింది. కొందరు చరిత్రకారులు ఈ యుద్ధం మొదటిసారి హజ్రత్ అబూబకర్ రజి కాలంలో జరిగినట్లుగా పేర్కొన్నారు. మరికొందరు మాత్రం ఈ విషయాన్ని ఖండిస్తూ ఈ యుద్ధం హజ్రత్ అబూబకర్ రజి కాలంలో కాదు, హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో జరిగిందని పేర్కొన్నారు. కాని చారిత్రక గ్రంథాలలో మాత్రం హజ్రత్ అబూబకర్ రజి , హజ్రత్ ఉమర్ రజిలు ఇరువురి కాలంలో ఈ ఉబుల్లా యుద్ధం జరిగినట్లుగా, ఉబుల్లా విజయం సాధించినట్లుగా పేర్కొనడం జరిగింది. దీని ద్వారా తెలియునదేమనగా మొదటిసారి విజయం హజ్రత్ అబూబకర్ రజి కాలంలోనే లభించినది. కాని తరువాత కాలంలో ఈరానీయుల సముద్రపు బలగాల

సహాయంను చూసుకొని ఈ ఉబుల్లా ప్రాంతీయులు తిరుగుబాటుకు పాల్పడ్డారు. ఆపై స్వతంత్రతను పొందారు. కాని హజ్రత్ ఉమర్ రజి కాలంలో మరల యుద్ధం జరుగగా రెండవసారి విజయం లభించింది.

(అస్సిద్దీఖ్ రజి, ప్రొఫెసర్ అలీ ముహసన్ సిద్దీఖీ పుట 128)

మొత్తానికి ఉబుల్లా యుద్ధాన్ని గూర్చిన వివరణ ఈ విధముగా గలదు. జాతుస్సలాసీల్ చివరిలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ ముసన్నాను పారిపోతున్న ఈరానీయుల సైన్యంను వెంబడించుటకు పంపించారు. ఆ తరువాత వారికి సహాయంను అందించుటకు హజ్రత్ మఅఖల్ రజిను ఉబుల్లాకు పంపారు. అక్కడికి చేరుకొని యుద్ధ సంపదను జమా చేసి, ఖైదీలను బంధించి తీసుకరమ్మని ఆదేశించారు. కావున మఅఖల్ అక్కడి నుండి బయలుదేరి ఉబుల్లా చేరుకున్నారు. ఆ తరువాత యుద్ధం సంపదను జమా చేసి ఖైదీలను తీసుకవచ్చారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 310)

తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో లభించిన విజయంను గూర్చి ఈ విధముగా ప్రస్తావించబడింది. హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ ఉత్బాబిన్ గజ్వాన్ రజిను హిజ్రి 14 లేదా 16 వ సంవత్సరంలో బస్రాకు పంపించారు. హజ్రత్ ఉత్బా రజి అక్కడ ఒక నెలరోజులు ఉన్నారు. ఉబుల్లా ప్రజలు వారితో యుద్ధానికి తలపడ్డారు. ఉబుల్లాను కాపాడడం కోసం 500ల మంది అరబ్బేతర సైనికులను నియమించడం జరిగింది. హజ్రత్ ఉత్బా రజి వారితో యుద్ధం చేసి, వారిని ఓడించారు. ఫలితముగా ఈరానీయులు తిరిగి వారి నగరానికి పారిపోయారు. హజ్రత్ ఉత్బా రజికు తమ సైన్యంతో తిరిగి వచ్చారు. అల్లాహ్ తాలా ఫారసీయుల గుండెలలో భయాన్ని కల్పించాడు. కావున వారు నగరం నుండి పారిపోయారు. కొంత సామాగ్రిని తీసుకొని పడవల ద్వారా నదిని దాటి వెళ్ళారు. ఆ విధముగా నగరం మొత్తం ఖాళి అయిపోయింది. ముసల్మానులు ఆ నగరంలోకి ప్రవేశించారు. ఆ నగరంలో ముసల్మానులకు చాలా పెద్ద మొత్తంలో ఆయుధాలు, ఇతర సామాగ్రి లభించింది. ఖైదీలు కూడ దొరికారు. మొత్తం సామాగ్రిలోని 5వ భాగాన్ని వేరుచేసి మిగిలిన యుద్ధ సంపదను సైనికులలో పంచిపెట్టారు. ఈ యుద్ధంలో పాల్గొన్న ముస్లిం సైనికుల సంఖ్య 300లు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 335, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2006)

మజార్ అనే యుద్ధం: ఈ యుద్ధం హిజ్రి 12వ సంవత్సరం సఫర్ మాసంలో జరిగింది. హిజ్రి 12వ సంవత్సరంలో ఈ యుద్ధం జరిగింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 31, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

ఈ మజార్ మైసన ప్రాంతానికి చెందిన భూభాగము. మజార్ మరియు బస్రాల మధ్యలో నాలుగు రోజుల ప్రయాణ దూరం గలదు.

(ముఅజముల్ బల్దాన్ సంపుటి 5, పుట 104, అల్ మజార్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్)

ఈ ఘటన జరిగిన రోజున ప్రజల నాలుకపై సఫర్ మాసం వచ్చింది, ఈ మాసంలో ప్రతి దుష్టుడు, దుర్మార్గుడు నదుల సంగమ ప్రాంతంలో హతమవుతాడు అనే వాక్యము ఎక్కువగా ఉచ్చరించబడింది. జాతుస్సలాసీల్ యుద్ధంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు పోటిగా హుర్ ముజ్ నిలబడ్డాడు. అతడు సహాయం కోసం తన రాజుకు లేఖ వ్రాసాడు. ఆ రాజు అతనికి సహాయం అందించడం కోసం ఖారిన్ నాయకత్వంలో ఒక సైన్యాన్ని పంపించాడు. ఆ సైన్యం మజార్ ప్రాంతానికి చేరుకునే సమయానికి జాతుస్సలాసీల్ యుద్ధంలో హుర్ముజ్ ఓడిపోయాడని, పైగా హతుడైనాడనే సమాచారం వారికి అందినది. అది గాకుండా ఓటమిపాలైన హుర్ముజ్ సైన్యం కూడ పారిపోతూ మజార్‌కు చేరుకొని, ఖారిన్‌ను కలుసుకున్నది. వారిలో ఒక బృంద సభ్యులు మరొక బృంద సభ్యులతో ఒకవేళ నేడు మనం చెల్లాచెదురు అయినచో జీవితం ఎన్నడు కూడ మనం కలుసుకోలేము, కావున ఒకేసారి వెనుదిరుగుటకు ఏకం కండి అని అన్నారు. పారిపోయినసైన్యం ఈరాన్ నుండి సహాయం అందించుటకు వస్తున్నసైన్యంతో కలిసిపోయారు. ఆపై ఆ రెండు సైన్యాలు యుద్ధం చేయడానికి ముందుకు వెళ్ళాలని పరస్పరం ప్రోత్సహించుకున్నాయి. పారిపోతున్న సైనికులు ఇది చక్రవర్తి పంపించిన నూతన సైన్యం మనకు సహాయం అందించుటకు వచ్చింది, ఆ సైన్యాధ్యక్షుడు ఖారిన్ కూడ మనతోనే ఉన్నాడు, కావున దేవుడు మనకు విజయాన్ని అందించవచ్చును. మన శత్రువుల నుండి మనకు మోక్షాన్ని కల్పించవచ్చును, మనం మన నష్టాన్ని ఏదో విధముగా కొంత వరకైన పూర్తి చేసుకోవచ్చును అని చర్చించుకున్నారు. ఆ తరువాత వారు అలాగే చేశారు. వారు మజార్‌లో స్థావరాలను ఏర్పాటుచేసుకున్నారు. ఖారిన్ మొదటి సైనిక బలగాలకు జాతుస్సలాఈల్ యుద్ధంలో పారిపోయిన ఖుబాజ్ మరియు అన్షజాన్‌లను అధికారులుగా నియమించాడు. మరోవైపు శత్రువుల ఈ ఏర్పాట్లను గూర్చి హజ్రత్ ముస్నాన మరియు హజ్రత్ ముఅన్నా రజిలు హజ్రత్ ఖాలిద్ రజికు సమాచారాన్ని అందించారు. హజ్రత్ ఖాలిద్ రజి ఖారిన్ విషయాన్ని తెలుసుకొని జాతుస్సలాసీల్‌లో సమకూర్చబడిన యుద్ధ సంపదను ఆ యుద్ధంలో పాల్గొన్న సైనికులలోనే పంచిపెట్టారు. అదే విధముగా తాను కోరినంతగా 5వ భాగంలో నుండి కూడ ఆ సైనికులకు పంచి పెట్టారు. జాతుస్సలాసీల్ యుద్ధంలో లభించిన యుద్ధ సంపదను, మరియు విజయ శుభవార్తను హజ్రత్ అబూబకర్ రజి సన్నిదికి పంపించారు. అదే విధముగా జాతు స్సలాసీల్ యుద్ధంలో ఓటమిపాలైన సైనికులు మరియు ఖారిన్ నాయకత్వంలో వచ్చిన నూతన సైనికులు మజార్‌లో ఏకమైన సమాచారాన్ని కూడ అందించారు. కావున హజ్రత్ ఖాలిద్ రజి బయలుదేరి మజార్‌లోని ఖారిన్ సైన్యంతో యుద్ధానికి తలపడ్డారు. తమ సైన్యాన్ని క్రమబద్దీకరించారు. ఇరువైపుల నుండి యుద్ధం ప్రారంభమైంది. ఇరు పక్షాల వారు చాలా ఆక్రోశంతో, ఉద్రేకంతో భీకరంగా యుద్ధం చేయసాగారు. ఖారిన్ ఒంటరిపోటి కోసం యుద్ధ మైదానంలోకి వచ్చాడు. ముసల్మానుల తరుపున అతనిని ఎదుర్కొవడానికి హజ్రత్ ఖాలిద్ రజి మరియు హజ్రత్ ముఅఖ్ఖల్ బిన్ అఅషాలు ముందుకు వచ్చారు. ఇరువురు ఖారిన్ వైపు దూసుకవచ్చారు. కాని హజ్రత్ ముఅఖ్ఖల్ రజి హజ్రత్ ఖాలిద్ రజికంటే ముందుగానే ఖారిన్ చేంతకు చేరి అతనిని హతమార్చినాడు. హజ్రత్ ఆసిం రజి అనూషజాఅను హజ్రత్ అద్ది రజి ఖుబాజ్‌ను హతమార్చినారు. ఆ ముగ్గురు నాయకులు మరణించడం వలన ఈరానీయులు ధైర్యం పతనమైపోయింది. ఫలితముగా యుద్ధ మైదానాన్ని వీడి పారిపోయారు.ఈ యుద్ధంలో ఫారసీయుల సైన్యం చాల పెద్ద సంఖ్యలో నాశనమైపోయింది. ఓడిపోయిన వారు తమ తమ పడవలలో పారిపోయారు. హజ్రత్ ఖాలిద్ రజి మజార్‌లో కొన్ని రోజుల వరకు ఉండి పరిస్థితులను పర్యవేక్షించి, ప్రతీ ముస్లిం సైనికుడికి అతడు హతమార్చిన శత్రువు సామాగ్రిని అందజేసే ఏర్పాట్లు చేశారు. అదే విధముగా యుద్ధ సంపదను కూడ పంచిపెట్టారు. విజయంలో కీలక పాత్ర పోషించిన సైనికులకు 5వ భాగానికి చెందిన సంపదలో నుండి పంచిపెట్టారు. మిగిలిన 5వ భాగపు సంపదను మరియు ఒక బృందాన్ని హజ్రత్ సయీద్ బిన్ నుఅమాన్ ఆద్వర్యంలో మదీనాకు పంపించారు. ఒక కథనము మేరకు ఈ యుద్ధంలో సుమారు 30వేల మంది ఈరానీ సైనికులు హతులైనారు. నదిలో మునిగి చినిపోయిన వారి సంఖ్య వేరుగా ఉన్నది. ఒకవేళ ఈ నదియే లేకున్నచో శత్రువుసైన్యంలో ఒక్కరు కూడ ప్రాణాలతో మిగిలేవారు కాదు అని కూడ పేర్కొనబడింది. అయినా ప్రాణాలను కాపాడుకుంటూ పారిపోయిన వారి పరిస్థితి కూడ చాలా భయానకంగా ఉన్నది. తమ సర్వస్వాన్ని వీడి ఒట్టి చేతులతో పారిపోయారు. యుద్ధం తరువాత యుద్ధానికి ప్రత్యక్షముగా, పరోక్షముగా సహకరించిన వారిని, ఈరానీ సైనికులకు చేయుతను అందించిన వారిని వారి వారి కుటుంబ సభ్యులతో సహా బంధించడం జరిగింది. ఆ ఖైదీలలో అబుల్ హసన్ బస్రీ కూడ ఉన్నారు. అబుల్ హసన్ బస్రీని గూర్చి ఈ విధముగా చెప్పుకుంటారు. అనగా వీరు ఇమాం హసన్ బస్రీ గారికి తండ్రి, బస్రాకు చెందిన ప్రముఖ సూఫీ మరియు ఉపోద్ఘతులు. తరువాత ముసల్మానుడైనారు. అబుల్ హసన్ బస్రీని ఖైదిగా మదీనాకు తీసుకవచ్చిన తరువాత వారి యజమానురాలు వారికి స్వతంత్రాన్ని కల్పించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, ఉట 311–312, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)(ఉర్దూ దాయిర మఅరూఫ్ ఇస్లామీయ సంపుటి 8, పుట 262)

ఈ విజయం తరువాత అక్కడి సాధారణ ప్రజల పట్ల చాలా సున్నితముగా వ్యవహరించడం జరిగింది. రైతులను మరియు ఇతర సాధారణ ప్రజలను ఎలాంటి ఒత్తిడికి గురిచేయకుండానే వారిని జిజియా చెల్లించుటకు సిద్ధం చేయడమైనది. వారికి వారు కౌలుకు చేస్తున్న భూములలోనే కౌలు చేసుకునే వెసులుబాటును కల్పించడం జరిగింది. ఇలాంటి ప్రాథమిక ఆంశాల పర్యవేక్షణ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి విజయం సాధించిన ప్రాంతాల నిర్వాహణ కార్యకలాపాల వైపు శ్రద్ధను చూపారు.

జిజియా వసూలు చేయడానికి అనేక చోట్ల పన్నుల సేకరులను నియమించారు. విజయం సాధించిన ప్రాంతాల సంరక్షణ కొరకు హఫీర్ మరియు జిసర్ ఆజం వంటివి అనగా పెద్ద వంతెనను నిర్మించి దానిపై సైన్యాన్ని నియమించారు. వారికి అత్యాధునిక వసతులను కల్పించడం జరిగింది. సైనిక బలగాలను వివిధ అధికారుల పర్యవేక్షణలో శత్రువుల కుట్రలు, కుతంత్రాలు, దాడులు వంటి వాటిని గూర్చి ఎప్పటికప్పుడు తెలుసుకునే , అవసరం వచ్చినప్పుడు వారిని ఎదుర్కొనే శిక్షణను కూడ ఇవ్వసాగారు. ఈరాన్ భూభాగంలోకి అడుగుపెట్టిన నాటి నుండి

ఎంతో శక్తివంతమైన సైన్యంగా చెప్పుకోబడిన ఈరానీ సైనికులు ఓడిపోవడంను మరియు వారు కోల్పోయిన ధైర్యం, వీరత్వం, చచ్చుతనాన్ని చూసినచో హజ్రత్ ఖాలిద్ రజి గారి యుద్ధ ప్రావీణ్యత అర్ధమవుతుంది.

ఈ మజార్ యుద్ధం హీర అనే ప్రాంతానికి కొద్ది దూరంలోనే జరిగింది. హీర నగరం గల్ఫ్ మరియు మదాయిన్ నగరాల మధ్యలో గలదు.

(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ అక్బర్ రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, పుట 275, అనువాదం షేక్ ముహమ్మద్ అహ్మద్ పానిపత్ ఇల్మ్ వ ఇర్ఫాన్ పబ్లిషర్ లాహోర్ 2004)

ఈ యుద్ధం వ్యవహారం నుండి బయట పడిన తరువాత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి శత్రువులతో పోంచిన ఉన్న ప్రమాదాన్ని, వారికదలికలను తెలుసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 312, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012) తద్వారా శత్రువులు ఏమి చేయబోతున్నారు? ఇస్లాంకు మరల ఎలాంటి నష్టాన్ని కల్గించడానికి ఎత్తుగడలు వేస్తున్నారు? అని తెలుసుకోవచ్చును.

మరొక యుద్ధం పేరు వలజ. వలజ యుద్ధం. హిజ్రి 12వ సంవత్సరం సఫర్ మాసంలో ఈ యుద్ధం జరిగింది. వలజ అనేది కస్కర్ ప్రాంత సమీపంలో గల పొడినేల భాగం. మజార్ యుద్ధంలో ఈరానీయులకు చాలా అవమానకరమైన ఘోర అపజయం కల్గింది. ఆ యుద్ధంలో వారి గొప్ప గొప్ప నాయకులు మరణించారు. అందువలన ఈరాన్ సామ్రాజ్యపు చక్రవర్తి ఒక వ్యూహాన్ని రచిస్తూ ముసల్మానులను ఎదుర్కొవడానికి పెద్ద ఎత్తున సైన్యాన్ని సిద్ధం చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలోనే ఈరానీ సామ్రాజ్యంనకు చెందిన ఇరాక్ ప్రాంతీయులైన బకర్ బిన్ వాయిల్ అనే క్రైస్తవ తెగకు చెందిన నాయకులను ఈరాన్ రాజమందిరానికి పిలిపించారు. ముసల్మానులతో యుద్ధం చేయడానికి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఆపై ఒక సైన్యాన్ని ఏర్పాటు చేశారు. ఆ సైన్యానికి సైన్యాధ్యక్షుడిగా ప్రముఖ గుర్రపు స్వారీచేయు అందర్‌జఘర్‌ను నియమించాడు. ఈ సైన్యం వలజ వైపు బయలుదేరింది. ఇరాక్‌లో బకర్ బిన్ వాయిల్ అనే అతి పెద్ద క్రైస్తవ తెగ జీవనం కొనసాగిస్తుంది. అర్దషియర్ చక్రవర్తి వారిని పిలిపించి వారి కొరకు ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి ముసల్మానులతో యుద్ధం చేయడానికి వలజ వైపు సాగనంపాడు. హీర మరియు కస్కర్ నగరాల చుట్టు ప్రక్కల ప్రజలు మరియు రైతులు కూడ ఈ సైన్యంలో పాల్గొన్నారు. హీర నగరం కూఫా నుండి 3మైళ్ళ దూరంలో నైరుతి దిశలో ఉన్నది. కూఫా మరియు బస్రా నగరాల మధ్యలో కస్కర్ నగరం ఉన్నది. మొత్తానికి ముసల్మానులపై లభించు విజయకేతనం కేవలం అరబ్‌కు చెందిన క్రైస్తవ తెగకే లభించకూడదు అనే ఉద్దేశంతో తన వద్ద ఉన్నటువంటి ఒక గొప్ప సైన్యాధ్యక్షుడైన బహుమన్ జాజివియాకు కూడ పెద్ద సైన్యాన్ని ఇచ్చి వారి వెనకాలే పంపించాడు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 312, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2012)(హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 287-288)

ఈ ఫారసీయ సైన్యాధ్యక్షుడికి తన సైన్యం చాలా ఎక్కువగా ఉన్నదనే భావన కలుగగానే అతడు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిపై దాడి చేశాడు. అప్పటి వరకు ఒకఫారసీయుల సైన్యం పెద్ద సంఖ్యలో వలజ ప్రాంతంలో సిద్ధముగా ఉన్న విషయం హజ్రత్ ఖాలిద్ రజికు చేరింది. ఈ విషయం తెలిసిన సమయంలో వారు బస్రాలో ఉన్నారు. కావున మూడు దిక్కుల నుండి అట్టి ఫారసీయుల సైన్యంపై దాడి చేయడం ఉత్తమమని, ఫలితముగా వారి సైన్యం చెల్లాచెదురు అవుతుందని, ఇలా ఊహించని విధముగా దాడి చేసినచో ఫారసీయుల సైన్యం ఆందోళన చెందుతుంది అని భావించారు.

(సయ్యిదినా అబూబకర్ సిద్దీఖ్, డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి, అనువాదం పుట 406)

హజ్రత్ ఖాలిద్ రజి సువైద్ బిన్ ముఖర్రన్‌ను తమ ప్రతినిధిగా నియమిస్తూ వారిని హఫీర్‌లోనే ఉండమని ఆదేశించారు. అలా ఉంటూనే దిజ్‌లాకు క్రింది ప్రాంతంలో ఉన్నటు వంటి ప్రజలను కూడ తమకు అనుకూలంగా మలుచుకోమని చెప్పారు. అదే విధముగా శత్రువుల కదలికల పట్ల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యముగా, అజాగ్రతగా ఉండకూడదని కూడ హెచ్చరించారు. ఆ తరువాత వారు తమ సైన్యాన్ని తీసుకొని వలజ వైపు బయలుదేరినారు. శత్రుసైన్యం మరియు వారికి సహకరించు వివిధ ప్రాంత ప్రజలను అడ్డుకోవడానికి ముందుకు వచ్చారు. భీకరయుద్ధం జరిగింది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తమ సైన్యాన్ని రెండు వైపుల నుండి అవకాశం చూసుకొని దాడి చేయమని వేరుగా సిద్ధంగా ఉంచారు. కావున వారు కూడ అవకాశాన్ని చూసుకొని రెండు విభిన్న దిశల నుండి ఒక్కసారిగా శత్రువుసైన్యంపై దాడి చేశారు. ఈరానీయుల సైన్యానికి ఏమి అర్థం కాక దిక్కుతోచని స్థితిలో పారిపోయింది. కాని హజ్రత్ ఖాలిద్ రజి వారి ముందు కూడ రెండువైపుల నుండి దాడి చేయుటకు సైన్యాన్ని దాచిపెట్టాడు. కావున వారు కూడ పారిపోతున్న సైన్యం ముందు నుండి ఒక్కసారిగా దాడి చేయడంతో శత్రుసైన్యం మొత్తం బిత్తరపోయింది. ఈ క్రమంలో తమ ప్రక్కన ఉన్నటు వంటి తోటి సైనికుడు మరణించిన కూడ తెలుసుకోలేని స్థితికి పడిపోయారు. శత్రుసైన్యాధిపతి కూడ చాలా ఘోరమైన స్థితిలో మరణించాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి రైతులను గతంలో మాదిరిగానే వదిలి పెట్టారు. వారిలో ఏ ఒక్కరిని కూడ హతమార్చలేదు. కేవలం యుద్ధంలో పాల్గొన్న వారిని వారి కుమారులను, వారి సహాయకులను మాత్రమే ఖైదీలుగా బంధించారు. మిగిలిన సాధారణ ప్రజానీకంను జిజియా చెల్లించమని, ముసల్మానుల ఆధీనంలో ఉండమని కోరగా అందుకు వారు అంగీకరించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 312, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2012)

మరల ఉల్లైస్ యుద్ధం, ఈ ఉల్లైస్ యుద్ధం హిజ్రి 12వ సంవత్సరంలోని సఫర్ మాసంలోనే జరిగింది. ఉల్లైస్ కూడ ఇరాక్‌లోని అన్బార్ నగరాలలోని ఒక నగరం పేరు. వలజ యుద్ధంలో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి చేతిలో బకర్ బిన్ వాయిల్ మరియు ఈరానీయులకు లభించిన ఘోరపరాజయంతో వారి క్రైస్తవ జాతికి చెందిన ఇతర తెగలవారు భయభ్రాంతులకు గురి కాసాగారు. వారు ఈరానీయులకు, ఈరానీయులు వారికి లేఖలు వ్రాసుకున్నారు. ఉల్లైస్ ప్రాంతంలో వారందరు ఏకమయ్యారు. వారందరికి అబ్దుల్ అస్వద్ ఇజ్లి నాయకుడిగా నియమించబడ్డాడు. అదే విధముగా ఈరానీ చక్రవర్తి కూడ బహుమన్ జాజివియాకు నీవు నీ సైన్యాన్ని తీసుకొని ఉల్లైస్‌కు చేరుకొనుము, ఫారిస్ మరియు అరబ్‌కు చెందిన క్రైస్తవులలో అక్కడ ఉన్నటు వంటి వారిని నీవు కలువుము ఒక లేఖ వ్రాసాడు. కాని బహుమన్ జాజివియా స్వయముగా సైన్యంతో వెళ్ళలేదు. మొత్తానికి అతడు తనకు బదులుగా మరొక ప్రముఖ సైన్యాధ్యక్షుడైన జాబాన్‌ను సైన్యంతో పంపించాడు. ఈ క్రమంలో ప్రజలలో యుద్ధంను గూర్చిన ఉత్సాహంను నింపమని, తాను వచ్చే వరకు శత్రువులతో పోరాడవద్దని, ఒకవేళ శత్రువులే ముందుగా యుద్ధం ప్రారంభించినచో పోరడమని జాబాన్‌కు తెలిపాడు. జాబాన్ ఉల్లైస్ కు బయలు దేరినాడు. బహుమన్ జాజివియా స్వయముగా ఈరాన్ సామ్రాజ్యపు చక్రవర్తి అయినా అర్దషీరను కలవడానికి, అతనితో సంప్రదింపులు జరపడానికి వెళ్ళాడు. కాని అక్కడికి వెళ్ళి చూడగా చక్రవర్తి అనారోగ్యంతో ఉన్నాడు. ఈ కారణం చేత బహుమన్ జాజివియా ఆ చక్రవర్తికి సేవలు చేస్తూనే ఉండిపోయాడు. జాబాన్ ఎలాంటి ఆదేశాలు జారి చేయలేదు. జాబాన్ ఒంటరిగానే తన సైన్యంతో యుద్ధం కొరకు బయలుదేరి సఫర్ మాసంలో ఉల్లైస్‌కు చేరుకున్నాడు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ లిబ్నాన్ 2012)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 294, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ )

వివిధ తెగలకు చెందిన ప్రజలు మరియు హీర ప్రాంతానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి క్రైస్తవ అరబ్‌లు జాబాన్ చెంతకు చేరినారు. హజ్రత్ ఖాలిద్ రజికు ఆ క్రైస్తవ తెగలవారు ఏకమవుతున్న సమాచారం అందినది. సమాచారం తెలియగానే వారితో యుద్ధం చేయడానికి బయలుదేరినాడు. కాని జాబాన్ కూడ సమీపంనకు చేరుకున్నాడనే విషయం వారికి తెలియలేదు. హజ్రత్ ఖాలిద్ రజి కేవలం అరబ్‌లు మరియు క్రైస్తవులతో యుద్ధం చేయడానికి వచ్చారు. కాని ఉల్లైస్ చేరుకొని చూడగా జాబాన్ కూడ ఉన్నాడు. జాబాన్ ఉల్లైస్‌కు చేరుకోగా ఆ సమయంలో అక్కడి అరబ్బేతరులు ముందుగా మనం యుద్ధం చేద్దామా? లేక సైనికులు భోజనం వడ్డిద్దామా? మీ అభిప్రాయం ఏమిటి? అని అడిగారు. అనగా ముందుగా యుద్ధం చేద్దామా? లేక భోజనం చేద్దామా? భోజనం చేసిన తరువాత యుద్ధం చేద్దామా? అని అర్థం. అందుకు జాబాన్ ఒకవేళ శత్రువులు అభ్యంతరం తెలపకున్నా మీరు మౌనంగా ఉండండి. ఎందుకనగా వారు అకస్మత్తుగా మీపై దాడి చేస్తారు. మిమ్ములను భోజనం చేయనివ్వరు అని సమాధానం ఇచ్చాడు. కాని ఆ ప్రజలు జాబాన్ మాటను లెక్కచేయలేదు. చాపలు పరిచారు, వంటలు తీసుకవచ్చారు. అందరిని భోజనానికి పిలిచి వడ్డించసాగారు.

(అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 241, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2006)

హజ్రత్ ఖాలిద్ రజి శత్రువులకు ఎదురుగా చేరుకొని నిలబడ్డారు. సమాగ్రిని

దించమని ఆదేశించారు. వారు ఆ పనిని ముగించుకొని శత్రువుల వైపు శ్రద్ధను చూపారు. హజ్రత్ ఖాలిద్ రజి తమసైన్యపు రక్షణ కోసం వెనుక భాగంలో కూడ ఒక సైనిక పటాలమును నియమించాడు. ఆపై శత్రువుల వైపు దూసుకెళ్తూ వారిని ఇలా రెచ్చగొట్టారు. అబజర్ ఎక్కడున్నాడు? అబ్దుల్ అస్వద్ ఎక్కడున్నాడు? మాలిక్ బిన్ ఖైస్ ఎక్కడున్నాడు? అని అడిగారు. మాలిక్ కాకుండా మిగిలిన వారందరు పిరికితనం వలన మౌనంగా ఉండిపోయారు. మాలిక్ వారిని ఎదురించుటకు ముందుకు వచ్చాడు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి అతనితో ఇలా అన్నారు: వారందరిలో నీవు ఒక్కడివే నాతో పోరాడుటకు ముందుకు రావడానికి గల కారణం ఏమిటి? నాతో తలపడే సామార్థ్యం నీకు ఎక్కడిది? అని అడుగుతూనే వారు రజి అతనిపై దాడి చేశారు, అతనిని హతమార్చారు కూడ. అరబ్బేతరులు భోజనం చేయడానికి ముందే వారిని అక్కడి నుండి లేపాడు. అందుకు వారితో జాబాన్ మీరు ముందుగా భోజనం చేయకండి అని నేను మీకు ముందుగానే చెప్పాను కదా! దేవుని ప్రమాణం! ఈ రోజు ఈ సైన్యాధ్యక్షుడికి భయపడినంతగా నేను ఎన్నడు ఎవరికి భయపడలేదు అని అన్నాడు. అప్పుడు ఆ ప్రజలు భోజనం చేయలేని స్థితిని చూసి తమ వీరత్వాన్ని ప్రదర్శించడానికి ముసల్మానులను ఓడించేంత వరకు మేము భోజనాన్ని వాయిదా వేస్తున్నాము. వారి పని చూసిన తరువాతనే మేము అన్నం తింటాము అని అన్నారు. అందుకు మరల జాబాన్ దేవుని ప్రమాణం! మీరు ఈ అన్నంను శత్రువుల కోసం సిద్ధం చేసినట్లుగా ఉన్నారు. మీరు జయిస్తారని, భోజనం చేస్తారని భావించకండి. నాకు తెలిసినంత వరకు ఈ అన్నంను శత్రువులే తింటారు. అనగా ముసల్మానులే తింటారు. కాని మీరు ఈ వాస్తవాన్ని గుర్తించడం లేదు అని అన్నాడు. మరల వారితో ఇలా అన్నాడు. ఒకవేళ మీరు ఇప్పుడైన నా మాటను వినుటకు సిద్ధముగా ఉన్నచో మీరు ఈ అన్నంలో విషాన్ని కల్పిండి. ఒకవేళ మీకు విజయం చేకూరినచో అన్నమే వృధా అవుతుంది. ఒకవేళ శత్రువులు విజయాన్ని సాధించినచో మీరు చేసిన పని వలన శత్రువులు ఆ అన్నంను తింటారు, ఫలితముగా సమస్యకు గురి అవుతారు అని అన్నాడు. కాని ఆ ప్రజలకు మాత్రం విజయం వారినే వరిస్తుందనే నమ్మకం ఉండేది. అందుకే వారు లేదు లేదు ఇందులో విషం కలుపకూడదు. విషాన్ని కలుపవలసిన అవసరమే లేదు. మనం ఎంతో తేలికగా యుద్ధాన్ని గెలుస్తాము. ఆ తరువాతయే అన్నం తిందాము అని అన్నారు. హజ్రత్ ఖాలిద్ రజి తమ సైన్యాన్ని గత యుద్ధాలలో మాదిరిగానే క్రమబద్ధీకరించారు. భీకర యుద్ధం జరిగింది. బహుమన్ జాజివియా వస్తాడనే నమ్మకం క్రైస్తవులకు ఉన్నందున వారు చాలా నిలకడగా భీకరంగా యుద్ధం చేయసాగారు. ఎందుకనగా అతడు ఇంతకు మించిన సైన్యాన్ని తీసుకొని వస్తున్నాడని, అతి త్వరలోనే చేరుకుంటాడని జాబాన్ వారిలో ఆశలను పెంచుతున్నాడు. కాని నిజానికి మాత్రం ఈరాన్ చక్రవర్తి అనారోగ్యంతో ఉండడం వలన బహుమన్ జాజివియాకు పరిస్థితులను గూర్చి తెలియజేసే అవకాశమే లేకుండెను. పైగా సైన్యాన్ని తీసుకొని వచ్చే అవకాశం కూడ లేకుండెను. ఇకపోతే జాబాన్‌తో కూడ ఎలాంటి సంప్రదింపులు జరుపలేక పోయాడు. మొత్తానికి ముసల్మానులు కూడ చాలా ఉత్సాహంగా, ఉద్రేకంగా చాలా భీకరంగా యుద్ధం చేశారు. చాలా భయంకరమైన యుద్ధం జరిగింది.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

ఈరానీ సైనికుల ఉత్సాహం, ఉద్రేకం మరియు ముసల్మానుల బలహీన స్థితులను గూర్చి ఒక చరిత్ర కారుడు ఈ విధముగా వ్రాసాడు: ఈరానీయుల సైన్యంలో ముందుగా క్రైస్తవులు దాడి చేశారు. కాని వారి నాయకుడు మాలిక్ బిన్ ఖైస్ మరణించాడు. వారి నాయకుడు మరణించడంతోనే వారి పాదాలు పట్టు తప్పాయి, వారిని భయం పట్టుకుంది.

ఈ పరిస్థితులను చూసిన జాబాన్ ఈరానీ సైన్యాన్ని యుద్ధ రంగంలోకి దించాడు. బహుమాన్ పెద్ద ఎత్తున సైన్యాన్ని తీసుకవస్తున్నాడనే నమ్మకంతోనే ఈరానీయులు చాలా ధైర్యంగా యుద్ధం చేయసాగారు. ముసల్మానులు పదే పదే దాడి చేసిన కూడ ఈరానీయులు మాత్రం ప్రతి సారి ఎంతో సమయస్ఫూర్తితో, అచంచల స్వభావంతో ముసల్మానుల దాడులను త్రిప్పి కొట్టసాగారు. చివరికి ఈ యుద్ధ సామాగ్రి వలన ప్రయోజనం లభించదని భావించిన హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఎంతో వినయంతో తమ రెండు చేతులను పైకి ఎత్తి ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ నీవు మాకు శత్రువులపై విజయాన్ని చేకూర్చినచో నేను ఏశత్రువును ప్రాణాలతో వదిలి వేయను. ఈ నదిని వారి రక్తంతో ఎర్రగా మారుస్తాను. మరి కొన్ని గ్రంథాలలో ఈ విధముగా గలదు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి ఒకవేళ ఈ యుద్ధంలో విజయం లభించినచో శత్రవు సైనికులలో ఏ ఒక్కరిని కూడ ప్రాణాలతో వదిలి పెట్టను అని వాగ్దానం చేశాడు, లేదా ప్రతినా పూనుకున్నాడు. మొత్తానికి ఆ తరువాత హజ్రత్ ఖాలిద్ రజి యుద్ధ తంత్రాన్ని ఉపయోగిస్తూ కుడి ఎడమల వైపు నుండి ఈరానీయుల సైన్యం వెనుక నుండి మూకుమ్మడిగా దాడులు చేయమని ఆదేశించారు. ఈ యుద్ధ తంత్రం వలన ఈరానీయుల సైన్యం చెల్లా చెదురైనది. పారిపోవడం లేదా యుద్ధాన్ని వీడి లొంగిపోవడంలోనే జీవితం ఉన్నదని భావించుకోసాగారు. ఈ క్రమంలో హజ్రత్ ఖాలిద్ రజి దొరికిన శత్రువులను దొరికినట్లుగానే ఖైదీలుగా బంధించమని, యుద్ధం పాల్గొన్నవారిని కాకుండా మరెవరిని హతమార్చకూడదని ఆదేశించారు. కేవలం యుద్ధంలో పాల్గొన్న వారినే హతమార్చమని ఆదేశించారు.

(సీరత్ సయ్యిదినా అక్బర్ రజి పుట 671-672, మన్సూబ్ బ ఉస్తాద్ ఉమర్ అబూ నసర్ అనువాదం) (తారీఖే తిబ్రి ఉర్దూ, సంపుటి 2, పుట 564, దారుల్ ఇషాఅత్)

ఈ అంశంను గూర్చి రిసర్చ్ సెల్ వారు ఒక నోట్ ను వ్రాసారు. నేను కూడ ఆ నోట్‌ను చూశాను. ఈ నోట్ సరైనదిగానే అనిపిస్తుంది. ఈ యుద్ధాన్ని వివరిస్తూ తారీఖే తిబ్రి తో పాటు అనేక మంది చరిత్ర కారులు , రచయితలు పేర్కొన్న విషయమేమనగా, హజ్రత్ ఖాలిద్ రజి తన దుఆలో చేసిన వాగ్దానం మేరకు ఒక పగలు మరియు ఒక రాత్రి అట్టి ఖైదీలను హతమార్చి వారిని ఆ నదిలో విసిరివేశారు. తద్వారా ఆ నది నీవు వారి రక్తం వలన ఎర్రగా మారింది. అనగా వారు కేవలం యుద్ధం పాల్గొన్న సైనికులతో యుద్ధం చేయడంతో పాటు ఖైదీలను కూడ హతమార్చినారు. ఈ కారణం చేతనే ఆ నది నీరు ఎరుపు రంగులోకి మారింది. ఆ కారణం చేతనే నేటికి ఆ నదికి నెహరుద్దమ్ అనగా రక్తపు నది అనే పేరుతో ప్రాచుర్యం పొందింది.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 314, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

మొత్తానికి ఇది అనగా ఖైదీలను హతమార్చి వారి రక్తాన్ని నదిలో కలిపారు అనడం వాస్తవం కాదు అనిపిస్తుంది. చరిత్రకారులు ఈ విషయంలో కల్పితం చేశారు లేదా కథనాన్ని అల్లి ఉండవచ్చును. లేక ఇస్లామీయ యుద్ధాలలో కావలనే ఉద్దేశంతో ఇలాంటి రక్తపాతం, దౌర్జన్యంతో కూడిన కట్టుకథలను చేర్చాలని కంకణం కట్టుకున్న వారు వారికి అవకాశం లభించిన ప్రతిచోట తమ వైపు నుండి ఇలాంటి వాటిని చేర్చి ఉండవచ్చును.

చరిత్ర కారులలో కొందరు శత్రువులు కూడ ఉన్నారు. ఇలా శత్రుత్వాన్ని కల్గినవారు, ముసల్మానులకు వ్యతిరేకముగా కుట్రలు కుతంత్రాలకు పాల్పడిన వారు ఇలాంటి సంఘటనలను అనగా ఖైదీలను హతమార్చి వారిని నదిలో పడేశారు అని వ్రాసి ఉండవచ్చును. మొత్తానికి చూసినచో ఇలాంటి ఏవోకథనాలను చేర్చినారని స్పష్టముగా అర్థమవుతుంది. ముసల్మానులు ఎలా దౌర్జన్యం చేశారో చూడండి, వారు ఖైదీలను ఎలా హత్య చేశారో చూడండి అని ప్రజల ముందు ప్రస్తావించడానికి ఇలాంటి మోసపూరిత పనులు చేసి ఉండవచ్చును. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మొదటి విషయమేమనగా ఆ నాటి కాలపు దృష్ట్యా ఖైదీలను హతమార్చడం పెద్ద నేరం కాదు. కాని ఇస్లామీయ యుద్ధాలను ప్రత్యేకించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి ఖులఫాల కాలం నాటి యుద్ధాలను చూసినచో ఈ విధముగా ఖైదీలను హతమార్చినట్లుగా మనకు ఎక్కడ కనిపించదు. ప్రతి యుద్ధంలో వేలలో, లక్షలలో మృతి చెందిన గణాంకాలు ఉన్నాయి. కాని వీరందరు యుద్ధం చేస్తు మృతిచేందినవారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వంటి సైన్యాధిపతి యుద్ధాలను పరిశీలించి చూసిన కూడ వారు కూడ సాధ్యమైనంత మేరకు యుద్ధ మైదానంలో ఆయుధాలను పడేసి, లొంగిపోయిన ప్రతి ఒక్కరిని వారు క్షమించివేశారని తెలుస్తుంది. చరిత్రకారులు ఎన్ని కల్పితాలు కలబోసిన పరిశోధనలు జరిపినచో వారిని హతమార్చడానికి కావలసిన బలమైన కారణాలు, ఆధారాలు మనకు లభిస్తాయి. మొత్తానికి ఈ ఘటనను చూసినచో ఇది కూడ కల్పిత ఘటన వలే కనిపిస్తుంది. ఎందుకనగా చరిత్ర కారులు, రరచయితలు ఈ ఘటనలకు చెందిన వివరాలను తెల్పుచున్నారు. కావున వారు అలా తెల్పుచూ తెల్పుచూ ప్రతి చిన్న విషయాన్ని తెలియపర్చినట్లుగా చేస్తూ కొందరు వాస్తవాలనే పేర్కొనలేదు. కావున ఇది కల్పితమని చెప్పడానికి ఒక ఆధారం. ఒక రచయిత పూర్తి స్వతంత్రతను కల్గి చరిత్రను గూర్చి ప్రస్తావించుతాడు. ఎవరు ఏకాభిప్రాయాన్ని వ్యక్తపర్చని స్థాయిలో, అభ్యంతరం వ్యక్త పర్చుస్థాయిలో కూడ ఘటనను ప్రస్తావించవచ్చును. ఈ ఘటన తరువాత మరల ఇలా వ్రాసాడు: కథకులు ఈ కథనాన్ని వివరించడంలో కట్టు కథను కూడ కలిపారు. వాస్తవమేమనగా, ఇస్లామీయ శత్రువులతో ఖాలిద్

కఠినముగా వ్యవహరించే విధానమును చూసి ఖఅఖాఅ మరియు అతని మిత్రులు తట్టుకోలేక పోయారు.

(హ్జ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి మరియు హ్జ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం రజి డాక్టర్ తాహా హుస్సైన్ పుట 85-86)

అదే విధముగా మరొక రచయిత ఈ ఘటనను గూర్చి ఈ విధముగా పేర్కొన్నాడు. అనగా ఖైదీల విషయంలో కఠినముగా వ్యవహరించవచ్చును కాని వారి హత్యచేశారు అని అనడం సరికాదు. మరొక రచయిత ఈ విధముగా పేర్కొన్నాడు. ఈ ఘటన ద్వార తెలియునదేమనగా, ఆచరణాత్మకగా గాని వాస్తవానికి గాని ఈరానీయులను హత్యచేసి ఆ నదిలో వేయకపోవచ్చును.

ఈ క్రమంలోనే వారు ఇలా వ్రాసారు:. హ్జ్రత్ ఖాలిద్ రజి ఎంతో చాకచక్యంతో దాడి చేసి క్రైస్తవులను ఎంతగా చెల్లాచెదురు చేశాడనగా, ఈరానీయుల సైనిక వరుసలను ఎంతగా చిన్నా భిన్నం చేశారనగా వారు రక్తమాంసాలు గల మనుషులే కాదు మట్టితో తయారు చేసిన బొమ్మల అనేలా కనిపించింది. ఈరానీయులు చాలా పొడువైన వరుసల వరకు విస్తరించి ఉన్నారు. అందుకే నెలవంకను పోలిన విధముగా ముందుకు వచ్చి ముసల్మానులను కట్టడి చేశారు. కావున ముసల్మానుల పరిస్థితి ఎలా ఉన్నదనగా, నలువైపుల నుండి ఈరానీయులు మరియు క్రైస్తవులు చుట్టు ముట్టారు. ఆపై ఎతో ఉద్రేకముగా యుద్ధం చేయసాగారు. కాని ఏ ఉత్సాహం మరియు ఉత్తేజంతో ముసల్మానులు యుద్ధం చేస్తున్నారో అవి మాత్రం క్రైస్తవులలో కనిపించలేదు.

ప్రతి ముసల్మానుడు ఒక సింహంగా మారాడు. బలమైన దాడులు చేస్తూ క్రైస్తవులను గడ్డిపరకల వలే కోస్తూ ముందుకు వెళ్ళుచున్నాడు. ఈరానీయులు కూడ ముసల్మానులను గాయపర్చుతూ, అమరులను చేస్తూ పోతున్నారు. కాని ముసల్మానుల సంఖ్య తక్కువగా ఉన్నది. గాయపడిన ముసల్మానుడు ఇంకా ఉత్తేజంతో యుద్ధంలో పాల్గొనేవాడు. కాని ఈరానీయులు అధిక సంఖ్యలో మృతి చెందారు. యుద్ధం మైదానం మొత్తం వారి శవాలతో నిండిపోయింది. గాయపడిన ఈరానీ సైనికుడు యుద్ధ మైదానాన్ని వీడి ప్రక్కకు పారిపోయేవాడు. ముసల్మానులు ఎంతగా రక్తపాతాన్ని సృష్టించారనగా వారి దుస్తువులపై కూడ రక్తపు మరకలు గడ్డ కట్టుకపోయాయి. ఖాలిద్ బిన్ వలీద్ రజి దుస్తువుల పరిస్థితి కూడ ఇలాగే ఉన్నది. ఈరానీయుల రక్తంతో నేల తడిసిపోయింది. వ్యర్థ రక్తం నీళ్ళ వలే ప్రవహించసాగింది. చివరికి ఈరానీయులకు కష్టమైపోయింది. దిక్కుతోచని స్థితిలో పారిపోయారు. ముసల్మానులు వారిని వెంబడించారు. చాలా దూరం వరకు దొరికిన వారిని దొరికినట్లుగా హతమార్చుతూ పోయారు. లొంగిపోయిన వారిని బంధించారు. ఈరానీయులు ఎంతగా భయభ్రాంతులకు గురైనారు అనగా వారి వేలాది మంది సైనికులు నదిలో పడి చనిపోయారు. ఈరానీయులు చాలా దూరం వరకు పారిపోయిన తరువాత ముసల్మానులు వెనుదిరిగారు. ఈ యుద్ధంలో 70వేల మంది ఈరానీయులు మరణించారు. 138 మంది ముసల్మానులు అమరులైనారు. మొత్తానికి ముసల్మానులు ఇంత పెద్ద సంఖ్యలో ఈరానీయులను ఎలా హతమార్చారు అని నేటికి చరిత్రకారులు ఆశ్చర్యపోతుంటారు.

(హ్జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి సాదిఖ్ హుస్సైన్ సిద్దీఖి, పుట 161-162)

మరొక చరిత్ర కారుడు ఈ విధముగా వ్రాసాడు: వారు తెల్పిన ఆధారంగా చూసినచో తెలియు విషయమేమనగా, ఒకవేళ నది నీళ్ళు ఎరుపు రంగులోకి మారాయి అనే విషయం సరైనదే అయినచో అందుకు కారణం గాయపడిన ఈరానీ సైనికులు ఆ నదిలోకి దూకి ప్రాణాలను కాపాడుకోవాలని ప్రయత్నించడమై ఉండవచ్చును. కావున తెలియునదేమనగా, ఇలాంటి ఘటనలను ప్రస్తావించునప్పుడు గొప్పలు చెప్పుకోవడం కూడ జరుగుతుంది. అందుకే ఇస్లామీయ యుద్ధాలను చూసినచో మరియు హ్జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వ్యక్తిత్వంను చూసిన ఎదురు దాడి చేసేవారికి అవకాశం దొరుకుతుంది.

లేదా యుద్ధాలలో ముసల్మానులు జంతువుల వలే వ్యవహరించారు అని ఆరోపణలు చేస్తుంటారు. మొత్తానికి అల్లాహ్యే వాస్తవం ఎరుగును. కాని బాహ్యముగా చూసిన కూడ ఇవి కేవలం ఆరోపణలే అని అర్థమవుతుంటాయి.

మొత్తానికి శత్రువులు బాధలను భరించారు. వారి సైన్యం చెల్లాచెదురై పోయింది. ముసల్మానులు వారిని వెంబడించడం వీడి వెనుకకు వచ్చారు. హ్జ్రత్ ఖాలిద్ రజి అన్నం వద్దకు వచ్చి నిలబడ్డారు. ఆపై ఇలా అన్నారు. నేను దీనిని మీకు ఇస్తున్నాను. ఇది మీ కోసమే. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాలను చూసినచో యుద్ధ మైదానం నుండి పారిపోయిన శత్రువులు తమ కోసం ఏర్పాటు చేసుకున్న అన్నంను వదిలి వెళ్ళినచో దానిని హుజూర్ (స) తమ సైనికులలో పంచిపెట్టేవారు. మొత్తానికి ఆ అన్నంను ముసల్మానులు రాత్రి భోజనంగా తిన్నారు. ముందుగా తెల్పినట్లుగా ఈ ఉల్లైస్ యుద్ధంలో 70వేల మంది శత్రువులు మరణించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 314, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)

అమ్గిషియా విజయాన్ని గూర్చి ఈ విధముగా పేర్కొనబడియున్నది. హిజ్రి 12వ సంవత్సరంలోని సఫర్ మాసంలో ఎలాంటి యుద్ధం జరుగకుండానే అల్లాహ్ తాలా అమ్గిషియాను జయింపజేశాడు. ఈ అమ్గిషియా ఇరాక్‌లోని ఒక ప్రాంతం పేరు. హ్జ్రత్ ఖాలిద్ రజి ఉల్లైసను జయించిన తరువాత మరల యుద్ధానికి సన్నాహాలు చేసుకొని అమ్గిషియాకు బయలుదేరినారు. కాని వారు రజి అమ్గిషియాకు చేరుకోవడానికి ముందే ఆ ప్రాంత ప్రజలు నగరాన్ని వదిలి వేరొకచోటుకు పారిపోయారు. సవాద్ ప్రాంతంలో ఒక్కొక్కరు ఒక్కొక్కచోట తల దాచుకున్నారు. హ్జ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఇరాక్‌కు చెందిన నగరాలను ముసల్మానులు జయించిన తరువాత అక్కడి సారవంతమైన నేల కారణంగా ఆ ప్రాంతాలను సవాద్ అని పిలుచుకోసాగారు. హ్జ్రత్ ఖాలిద్ రజి అమ్గిషియా మరియు దాని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నిర్మాణాలను కూల్చివేయమని ఆదేశించారు. అమ్గిషియా హీర నగరాన్ని పోలినట్లుగా ఉండును. ఉల్లైస్ నగరాన్ని ఆయా నగరాల పోలీస్ పటాలముగా భావించేవారు.

అమ్గిషియాలో ముసల్మానులకు లభించిన యుద్ధ సంపదను చూసినచో జాతుల్ సలాసిల్ నుండి అప్పటి వరకు జరిగిన యుద్ధాలలో లభించనంతగా దొరికింది.

ఈ యుద్ధంలో గుర్రపు సైనికులు 1500ల దిర్హములు ఇవ్వడం జరిగింది. ఈ ప్రతిఫలం యుద్ధంలో ప్రావీణ్యత కనబర్చిన వారికి ఇచ్చిన భాగం. ఉల్లైస్ మరియు అమ్గిషియా నగరాల విజయాన్ని గూర్చి హ్జ్రత్ ఖాలిద్ రజి బనూ ఇజ్‌ల్ తెగకు చెందిన జందల్ అనే ఒక వ్యక్తి ద్వారా సమాచారంను పంపించారు. అతడు వీరత్వంగల గైడ్‌గా ప్రముఖ్యతను పొందారు. వారు హ్జ్రత్ అబూబకర్ రజి సన్నిధికి చేరుకొని ఉల్లైస్ విజయంను గూర్చిన శుభవార్తను, యుద్ధ సంపదను గూర్చి ప్రామాణికంను, ఖైదీల సంఖ్యను, 5వ భాగంలో లభించిన సంపదను, యుద్ధంలో ప్రావీణ్యతను ప్రదర్శించిన వారిని గూర్చి వివరముగా తెలిపారు. ప్రత్యేకించి హ్జ్రత్ ఖాలిద్ రజి ధైర్యంను గూర్చి ఎంతో గొప్పగా వివరించారు. హ్జ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హుకు ఆ వ్యక్తి ధైర్యం, ఖచ్చితమైన అభిప్రాయం, విజయ శుభవార్తను వివరించు విధానం చాలా బాగా నచ్చింది. అనగా వచ్చిన రాయబారి యొక్క వివరించే విధానం. అతడు వినిపించే ధైర్య సహసాలతో కూడిన ఘటనలు, అతడు మాట్లాడే పద్ధతి. హ్జ్రత్ అబూబకర్ రజి అవన్నియు చాలా నచ్చాయి. కావున నీ పేరు ఏమిటి? అని వారు రజి అతనిని అడిగారు. అందుకు అతడు జందల్ అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు వారు రజి చాలా మంచిది జందల్ అని అన్నారు. ఆ తరువాత అతనికి యుద్ధ సంపదలో నుండి ఒక సేవకురాలిని ఇవ్వమని ఆదేశించారు. ఆమే ద్వార అతనికి సంతానం కల్గింది. అదే విధముగా ఆ సందర్భములో హ్జ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. ఇకపై మహిళలు హ్జ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వంటి వ్యక్తిత్వం గలవారిని జనించరు అని అన్నారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 314-315, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)(హ్జ్రత్ సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి హైకల్ పుట 312, ఇస్లామీ కుతుబ్ ఖాన) (ముఅజముల్ బల్దాన్, సంపుటి 1, పుట 301, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )( ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 309, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

మిగిలిన ప్రస్తావన ఇన్షా అల్లాహ్ తాలా తరువాత జుమా ప్రసంగంలో ప్రస్తావించెదను.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశ ఐదు విభాగాలలో ఒక విభాగము కరపత్రముల ప్రచురణ. అనగా ప్రచారము, నిదర్శనమును పూర్తి చేయుటకు కరపత్రముల ప్రచురణ.**

హజ్రత్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"నిదర్శనమును పూర్తి చేయుటకు వ్యతిరేకులు, తిరస్కృతుల ఆహ్వానములో నేడు నేను 40 కరపత్రములను ప్రచురించదలచితిని. తద్వారా నేను ఏ కార్యమునకై పంపబడినానో దానిని పూర్తి చేసినానని ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రళయ దినమున చెప్పగలను". (అర్బఇన్ నం.1 – రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 343)

ఈ కొద్ది కరపత్రములే కాక లేక ఒక్క సారి మాత్రమే కాక గమనించినచో వారు తమ ప్రకటన కంటే ముందు నుండి మృతి చెందే వరకు అనన్య కరపత్రములు వారు ప్రచురించిరి. ఇవన్నీ ధార్మిక ప్రపంచ ఒక నిధి. ముస్లిములు, క్రైస్తవులు, ఇతర మతస్తులను కూడ వినాశనము కాకుండా రక్షించవలెనని వారిలో ఒక చింత యుండెను. వారు ఒంటరిగానే ఈ పని చేసేవారు. ఇందుకు వారెంతో కష్టపడేవారు. వారి పెద్ద పెద్ద రచనలు కూడ యున్నవి. మానవ జాతి పట్ల ప్రేమానురాగ వ్యాకులత, ప్రపంచ సవరణ బాధ వారి చిన్న కరపత్రముల ద్వారా కూడ బహిర్గతమగును. ప్రపంచ సవరణ అను ఈ బాధను కొనసాగించుట వారి జమాఅత్ సభ్యుల కర్తవ్యము కూడ. కనుక ఇటువైపు కూడ శ్రద్ధ వహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బాధ, ఇందుకు వారి అసాధారణ కష్టము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక చోట ఇట్లు తెలిపిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ మన ముందున్నది. అనారోగ్యముతో నున్నను దివారాత్రులు కష్టపడేవారు. కరపత్రము తర్వాత కరపత్రము ప్రచురించేవారు. వారి పనిని చూచి ప్రజలు ఆశ్చర్యపడేవారు. ఒక కరపత్రము ఇచ్చిన తర్వాత దాని ప్రభవాము అనగా ఆ కరపత్రము వలన ఏర్పడిన వ్యతిరేకత చల్లారక ముందే మరొక కరపత్రము ప్రచురించేవారు. ఈ సందర్భమున కరపత్రము జారీ చేయుట వలన ప్రజలలో దురభిప్రాయము ఏర్పడునని సభ్యులు అభిప్రాయపడేవారు. కాని వారు ఖాతరు చేయకుండా లోహమును వేడిలోనే మరల్చవచ్చునని అనేవారు. ఉత్సాహములో ఏ మాత్రం చల్లదనము వచ్చినా వెంటనే మరో కరపత్రము ప్రచురించేవారు. తద్వారా మరల వ్యతిరేక ఉత్సాహము ఉప్పొంగేది. వారు రాత్రింబవళ్లు ఇలాగే పని చేసిరి. ఇదే సఫలమునకు కారణము. ఈ కారణమును మనము అవలంభించినచో సఫలము కావచ్చును. వ్యతిరేకత తగ్గవలెనని ఆలోచించకూడదు". (అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ దివి:9 నవంబర్ 1943 పుట 2 సంపుటి 31 నం.263)

వ్యతిరేకత ఎదురగుచుండగానే కరపత్రము కూడ ప్రచురించవలెను. అప్పుడే ప్రభావము ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమునే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ప్రచారము కరపత్రముల ద్వారా జరిగేది. ఆ కరపత్రములు రెండు, నాలుగు పుటలలో యుండెడివి. వాటి వలన దేశములో విప్లవము ఏర్పడేది. అధికముగా వాటిని ప్రచురించేవారు. ఆ కాలములో అధికమనగా ఒకటి రెండు వేల సంఖ్యని భావించేవారు. కొన్ని సార్లు పది పది వేల సంఖ్యలో కూడ కరపత్రములు ప్రచురించబడేవి. కానిప్పుడు మన జమాఅత్ ఇరవై రెట్లు అధికముగా గలదు. ఇప్పుడు కరపత్రముల ప్రచారమనగా యాభై యాభై వేలు లేదా లక్ష లక్ష సంఖ్యలో కరపత్రములు ప్రచురించవలెను. అప్పుడు కరపత్రములు ఎలా మన వైపు ప్రజలను ఆకర్షించునో చూడుము. గతములో కరపత్రములు 12 సార్లు ప్రచురించబడినచో ఇప్పుడు సంవత్సరములో రెండు మూడు సార్లు చేసినను రెండు లేదా నాలుగు పుటలకు పరిమితం చేసినను అవి ఒక్కొక్క లక్ష లేదా రెండు రెండు లక్షల సంఖ్యలో ప్రచురితమైనచో అవి ఏ విధముగా విప్లవము సృష్టించునో తెలియును". (ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 33 పుట 5,6 అల్‌ఫజల్ 11 జనవరి 1952)

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

మూడు, నాలుగు సంవత్సరముల క్రితము ఒకటి రెండు పుటలతో కూడిన కరపత్రములు సిద్ధము చేసి ప్రచారము చేయవలెనని నేను జమాఅతులకు సూచించితిని. లక్షల సంఖ్యలో చేయవలెనని ఇందుకు టార్గెట్ కూడ విధించి యుంటిని. తద్వారా ఇస్లాం అందమైన బోధన కూడ ప్రపంచమునకు తెలియును. ఇస్లాం వాస్తవికత ప్రపంచమునకు తెలియవలెను. ఈ కాలములో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి ఇస్లాం పునరుజ్జీమునకు సంకల్పించి, నిజమైన బోధనను జారీ చేసినాడని ప్రపంచమునకు సందేశము అందవలెను. తన దాసులను షైతాన్ నుండి రక్షించుటకు ఇప్పటికి అల్లాహ్ తాలా తన అవతారులను పంపునని ప్రపంచమునకు తెలియవలెను. ఈ విధముగా పని చేసిన జమాఅతులలో చాలా మట్టుకు అల్లాహ్ తాలా కృపానుసారము గొప్ప అనుకూల ఫలితములు వెలువడినవి. స్పేన్‌లో జామిఆ విద్యార్థులను నేను పంపియుంటిని. వారక్కడ చాలా పని చేసినారు. సుమారు మూడు లక్షల వరకు వివిధ కరపత్రములు పంచి పెట్టిరి. ఇదే విధముగా ఇప్పుడు జామిఆ కెనడా విద్యార్థులు స్పేనిష్ దేశములలో, మెక్సికోకు వెళ్లి ఈ కరపత్రములను పంచి పెట్టిరి. అల్లాహ్ కృపానుసారము దీని వలన ప్రచార మైదానములో విశాల మార్గములు తెరుచుకొన్నవి. బైఅత్‌లు కూడ అయినవి.

కనుక ఇందు కొరకు ఒక కరపత్రము తర్వాత మరొకటి ప్రచురించవలెను. పెద్ద పెద్ద పుస్తకములు పంచి పెట్టే బదులు వీటిని పంచిపెట్టవలెను.

కరపత్రముల ప్రచురణ ఏ విధముగా యుండవలెనో తమ అభిప్రాయమును తెలుపుచు ఒక చోట మాట వరుసలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. తాము స్వయముగా కరపత్రములు ప్రచురించుతామని కొందరు కోరెదరు. ఆ కాలములో కూడ కోరేవారు. ఇప్పుడు అంత సంఖ్యలో చేయకున్నను కొందరైనా తమ వైపున ప్రచురించవలెనని కోరుదురు. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఈ కరపత్రములను కేంద్రము నుండి ప్రచురించి, వాటిని పంచిపెట్టవలెను. వాటి ప్రచురణను పెంచవలెను. స్వంతముగా కరపత్రములను ముద్రించడంతో నా పేరు కూడ రావలెనని స్వయం ప్రసన్నత కలుగును. ఇది ఎంత ఘోర వ్యాధి అనగా దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. (అనగా కొందరికి స్వయం ప్రసన్నత లేదా తమ అభిప్రాయమును వ్యక్తపరచుట, తన ప్రొజెక్షన్ ను కొందరు కోరుదురు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. ఒక స్త్రీ యుండెను. ఆమె ఒక ఉంగురము చేయించుకొనెను. కాని ఒక్క మహిళ కూడ దానిని పొగడలేదు. ఒక రోజు ఆమె తన ఇంటికి నిప్పు పెట్టెను. ప్రజలు గుమికూడినప్పుడు ఈ ఒక్క ఉంగరము తప్ప ఏమి మిగల లేదని అనెను. దీనిని ఎప్పుడు చేయించితివని ఒకరు ప్రశ్నించెను. ఈ ప్రశ్న ఇంతకు ముందు ఎవరైనా అగిడియుంటే నా ఇల్లు కాలిపోయేది కాదని ఆ స్త్రీ అనెను. వాస్తవానికి పేరు ప్రతిష్టలు పొందు కోరిక ఎటువంటిదనగా అది ఎవరికి తగులునో అతన్ని కాల్చి బూడిద చేయును. కాని ఆ వ్యక్తికి తెలియనే తెలియదు".

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

(అహెమ్ ఔర్ జరూరి ఉమూర్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 340)

ఇది కరపత్రము వరకు పరిమితం కాదు. ఇతర విషయములలో కూడ స్వయం ప్రసన్నత, పేరు ప్రతిష్టల విషయము మెదడులో కలిగినప్పుడు మానవుడు దానికి కృషి చేసినచో దానితో ఎలాంటి లాభము కలుగక నష్టములు అధికమగును. ఇప్పుడు ప్రచార మైదానములో అల్లాహ్ తాలా కృపానుసారము ఎంత విశాలత ఏర్పడినదనగా ఎవరైనా వ్యక్తిగతంగా కరపత్రము ప్రచురించినా అది చాలా తక్కువే అగును. కాని తమ పరిధిలోనే స్వయం ప్రసన్నత కొద్ది గొప్ప బహిర్గతమగును. కాని సదుద్దేశముతో చేయబడినచో, అందరు కేవలం స్వయం ప్రసన్నత కొరకు చేయుచున్నారని కాదు. కొందరు సదుద్దేశులు కూడ యుందురు. ఎవరైనా స్వయముగా ముద్రించుచున్నా, వారి దృష్టిలో అది మంచిదైనచో దానిని విశాలముగా చేయవలెను, వ్యాపింపజేయవలెను. ఎవరి హృదయములోనైనా మంచి ఆలోచన కలిగినచో, దానితో కరపత్రము సిద్ధము కాదలచినచో అకర్షితముగా యున్నచో, ప్రజల దృష్టిని అకర్షించే విధముగా యున్నచో, వ్యాసము కూడ మంచిగా యున్నచో దానిని జమాఅత్ వ్యవస్థకు అందించవలెను. అది లాభదాయకమైనచో దానిని జమాఅత్ వ్యవస్థ ముద్రించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అనుచరుల గురించి గల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిన పలు సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

ఒక చోట వారిట్లనిరి. "అఫ్ఘానిస్తాన్ అమరులపై రాళ్లు పడుచున్నప్పుడు వారు ఆందోళన చెందలేదు. స్థిరత్వము, ధైర్యముతో వాటిని స్వీకరించేవారు. విపరీతముగా వారిపై రాళ్లు పడినప్పుడు సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్, నీమతుల్లాహ్ ఖాన్ గారు ఇతర అమరులు ఇట్లనిరి. ఓ అల్లాహ్! వీరిని కరుణించి వీరికి మార్గదర్శనము ప్రసాదించుము. వాస్తవమేమనగా ప్రేమనురాగము మానవునిలో యున్నప్పుడు అతని రూపు రేఖలు మారిపోవును. అతని మాటలో ప్రభావము ఏర్పడును. అతని ముఖ కాంతి కిరణాలు ప్రజలను ఆకర్షించును." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. "నాకింకా గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో వేలాది మంది (ఇక్కడికి) ఖాదియాన్ వచ్చినారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూచినప్పుడు ఈ ముఖము అసత్యులది కాదని అనిరి. వారు వారి నోట ఒక్క అక్షరము కూడ వినకుండానే విశ్వసించిరి". (అల్లాహ్ తాలా కె రాస్తేమేం తకాలీఫ్-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 96)

ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించుచున్నవి. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఇది అసత్యుల ముఖము కాజాలదని బైఅత్ చేసినామని నాకు అనేక ఉత్తరములు వచ్చుచుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారని మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు ప్రస్తావించిరి. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలు చేరినారు. ఇట్లనిరి. "నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అనేక సార్లు విన్నాను. వారిట్లనేవారు. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలున్నారు. మొదటి రకము ఏమనగా నా ప్రకటనను అర్థము చేసుకొని, గమనించి అహ్మదీయులైనారు". (ఆ కాలములో ఇస్లాం స్థితి చాలా చెడిపోయి యుండెను. ముస్లిముల ఐక్యత పూర్తిగా విచ్ఛిన్నమై యుండెను. అందుకే వివిధ రకముల వ్యక్తిత్వములు ఏర్పడెను. ఆ వివిధ రకముల వ్యక్తిత్వములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను విని, జమాఅత్ సిద్ధమగుచు చూచి, స్వీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి స్థితులను వివరించుచున్నారు. వారు మూడు రకాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటి రకము వారి గురించి ఇట్లంటున్నారు.) వీరు నా ప్రకటటను అర్థము చేసుకొని ఆలోచించి అహ్మదీయులైనారు. "నా అవతరణ ఉద్దేశమేమిటో వారికి తెలుసు. గతములో సందేశహరుల జమాఅత్‌లు ఏ విధముగా త్యాగములు చేసినవో మనము కూడ త్యాగములు చేయవలెనని వారికి తెలుసు.

కాని మరొక రకము ఏమనగా వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారి వలన మాత్రమే మన జమాఅత్‌లో చేరినారు". (వారికి అవతరణ ఉద్దేశము తెలియదు. కాని వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినారని మాత్రమే బైఅత్ చేసినారు. ఇట్లనిరి) "వారు వారి ఉపాధ్యాయులుగా యుండిరి. వారిని గౌరవనీయ, వివేకులుగా భావించేవారు. మౌల్వీ గారు అహ్మదీ అయినందున రండి మనము కూడ అహ్మదీలగుదామని వారనిరి. మన సంస్థతో వారి బంధము మౌల్వీ గారి వలన ఏర్పడినది. సంస్థ వివేకము, ఉద్దేశమును వారు అర్థము చేసుకోలేదు.

వీరు కాక మరో మూడో రకమైన వర్గము కొందరు యువకులది. వారి హృదయములో ధార్మికంగా కాక పోయినా జాతీయంగా ఇస్లాం బాధ యుండెను. (అనగా ధార్మికంగా ఎలాంటి బాధ లేకుండెను. కాని ముస్లిముల స్థితి చూచి ఒక వర్గము, సంస్థ యుండవలెనని కోరిరి. కనుక ఇటువంటి వారు కూడ జమాఅత్‌లో ప్రవేశించిరి. కాని ధర్మముపై అధిక శ్రద్ధ గలదని తర్వాత వారు చూచినప్పుడు వారిలోని అనేకులు వివిధ సమయములలో విడిపోయిరి. ద్వితీయ ఖిలాఫత్ సమయములో కూడ వారిలోని అనేకులు విడిపోయిరి.

నేడు కూడ ముస్లిములలో నుండి నవయువకులు ఉద్రేకము కలిగి యున్నారు. తప్పుడు మార్గములో ఉగ్రవాద సంస్థలలో చేరి కేవలము ముస్లిముల జాతీయ గుర్తింపు కొరకు జాతీయంగా మన కొరకు ఒక సంస్థ, ఒక వర్గము యుండవలెనని వారు భావింతురు. కాని వారికి ధార్మికంగా ఏమియును తెలియదు. ఇరాక్, సీరియా నుండి అందుచున్న నివేదికలలో ఇట్లుండును. వారి అనేక కార్యముల గురించి ఇవి ఖుర్ఆన్, హదీసు ప్రకారము లేవని అడిగినచో మాకీ విషయము తెలియదని వారందురు. మాకు చెప్పిన విధముగా, దీని ద్వారా ముస్లిముల ప్రత్యేకత ఏర్పడుచున్నది. దీనిని మేము ఇస్లాం పేరున స్థాపించవలెను. ఇటువంటి వారు కూడ యుందురు. జాతీయంగా మేము ఏకము కావలెనని వారు కోరుదురని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.) "వారిలో ఒక వర్గము యుండవలెను. కొన్ని సంస్థలు ఏర్పాటై పాఠశాలలు జారీ కావలెను." (కొందరు జాతీయపరంగా సత్కార్యములు చేయదలతురు) "కాని సాధారణ ముస్లిముల కొరకు ఒక వర్గము ఏర్పాటు చేయుట వారికి అసాధ్యమైనందున మన వద్ద నున్న ఒక సమూహమును చూచి వారు మన వైపు వచ్చిరి. పాఠశాలలు ఏర్పాటై ప్రజలు పట్టాలు పొందవలెనని వారు కోరుచున్నారు. అందుకే వారు మన జమాఅత్‌ను ధర్మము కాదు, ఒక సంస్థగా భావింతురు. ప్రపంచములో ప్రగతికి భావించు మార్గములు వేరు. ధర్మములో ప్రగతికి భావించు మార్గములు వేరు. సంస్థలు ఒక రకంగా ప్రగతి చెందును, ధర్మము మరో రకంగా ప్రగతి చెందును. ధర్మ ప్రగతికి ప్రవర్తనలను చక్కదిద్దుట అనివార్యము." (ప్రవర్తనలు సరి అగుట, గొప్ప ప్రవర్తనలు యుండుట ధర్మ ప్రగతికి అనివార్యము.) "త్యాగము, అంకిత భావము ఏర్పాటు కావలెను. నమాజులు చదువవలెను." (తద్వారా ఆధ్యాత్మికతలో ప్రగతి కలుగును) "ఉపవాసములు యుండవలెను. అల్లాహ్ తాలాపై నమ్మకము పెంచవలెను. అతని వినమ్రత, విధేయతకై ప్రతిజ్ఞ చేయవలెను. మనము అన్ని విషయములు మాట్లాడినచో ప్రపంచ దృష్టిలో మనము పిచ్చివారమగుదుము. కాని అల్లాహ్ దృష్టిలో మన కంటే గొప్ప వివేకవంతులు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కోరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)


ఎవరుండరు. ముస్లిములు ఆర్థిక త్యాగములు చేసినప్పుడు దాంబికులు ముస్లిములను అవివేకులని అందురని పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. నగదును వృధా చేయుచున్నారు. తమ నగదును ఏదేని మంచి కార్యములో వినియోగించు తెలివి లేదు. ఏదేని విధముగా వారు సమయములను త్యాగము చేసినప్పుడు వీరు పిచ్చివారని అందురు. తమ సమయమును నాశనము చేయుచున్నారు. వీరు ప్రగతి ఎలా సాధింతురు. అనగా ముస్లిములను వారు అవివేకులు లేదా పిచ్చివారందురు. ఈ రెండు నామములే వారు ముస్లిములకు పెట్టియుండిరి. కాని తర్వాత ఈ అవివేకులే ప్రపంచ ఉపాధ్యాయులుగా ఎదిగిన విషయమును గమనించుము. కనుక దాంబికులు అవివేక పద్ధతి అని అంటున్న ఆ అవివేక పద్ధతిని మన జమాఅత్ అవలంభించనంత వరకు దానికి సఫలము లభించదు. అవసరమొచ్చినప్పుడు మీరు అబద్ధము కూడ చెప్పదలచినచో, అవసరమొచ్చినప్పుడు కుట్ర కూడ చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు మోసముతో పని చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు చాడీలు చెప్పి కూడ లబ్ధి పొందదలచి కూడ సఫలము లభించవలెనని ఆశించినచో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానము చేసిన సఫలము మీకెన్నడు లభించదు. ఈ విషయములు ప్రాపంచిక సంస్థలలో పనికి వచ్చును కావచ్చు." (కుట్ర కూడ, మోసము కూడ, చాడీలు కూడ, నిందారోపణ కూడ, ఒకరు మరొకరి పాదములను వెనక్కి లాగుట కూడ) "కాని వీటి వలన ధర్మములో శుభము కలుగక అల్లాహ్ తాలా శాపము పడును."

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 19 పుట 686-688, అల్‌ఫజల్ దినపత్రిక 27 సెప్టెంబర్ 1938 పుట 3)

కనుక సర్వ గొప్ప సత్‌ప్రవర్తనలు, ఆధ్యాత్మికతలో అభివృద్ధి అను విషయములు ధార్మిక జమాఅత్‌లలో యుండవలెను. కనుక ప్రతి అహ్మది తన విశ్వాస ప్రమాణములను, ఆధ్యాత్మిక ప్రమాణములను గొప్ప స్థాయికి చేర్చవలసిన అవసరమున్నది.

తాలీముల్ ఇస్లాం ఉన్నత పాఠశాల స్థాపన నేపథ్యము, అవసరము గురించి వివరించుచు ఒక సంఘటన వారిట్లు తెలిపిరి. ఒకప్పుడు తాలీముల్ ఇస్లాం కళాశాల ప్రారంభమైనది. ఇన్ని లక్షల రూపాయలు మాకు వెంటనే కావలెనని అప్పుడు ఆలోచించుచుంటిమి. కళాశాల నడుపుటకు ఇన్ని లక్షల సంవత్సర ఆదాయము అవసరముండును. లక్షలలో ప్రణాళికలు రూపొందించుచుంటిమి. అప్పటి ఆ స్థితి గురించి వారిట్లు తెలిపిరి. "వాస్తవానికి ఒకప్పుడు ఉన్నత పాఠశాల కొనసాగించుట కూడ కష్టముండెను. ఇక్కడ ఖాదియాన్‌లో ఆర్యుల ప్రాథమికోన్నత పాఠశాల యుండెడిది. ఆరంభములో ఇందులో మన విద్యార్థులు కూడ పోవడం మొదలు పెట్టిరి. మీరు మాంసము భుజించకూడదని ఆర్య ఉపాధ్యాయులు బోధించడం మొదలు పెట్టిరి." (హిందువులు మాంసము భుజించరు.) "మాంసము భుజించుట హింస అనబడును. ఇస్లాంపై దాడులు జరిగే విధముగా వారు విమర్శలు చేసేవారు. విద్యార్థులు పాఠశాల నుండి వచ్చి ఆయా విమర్శలను తెలిపేవారు." (ఇట్లనిరి) ఇక్కడ ఖాదియాన్‌లో ఒక ప్రాథమిక పాఠశాల యుండెడిది. అందులో కూడ దాదాపు ఉపాధ్యాయులు (టీచర్ల)లందరు ఆర్యులే వచ్చేవారు. ఈ విషయములనే బోధించేవారు. మొదటి రోజు నేను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం కొరకు పోయినప్పుడు (అనగా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తమ గురించి చెప్పుచున్నారు. నేను ప్రాథమిక పాఠశాలకు విద్యాభ్యాసం కొరకు పోయినాను) మధ్యాహ్నము నా కొరకు అన్నము వచ్చెను. నేను పాఠశాల నుండి బయటికి వచ్చి మధ్యాహ్న భోజనము కొరకు పాఠశాల ఆవరణలో ఒక వృక్షపు నీడన నేను కూర్చున్నాను. నాకింకా మంచిగా గుర్తున్నది. ఆ రోజు కాలేయము వండబడినది. నేను భుజించుటకు దానినే పంపిరి. అప్పుడు మియా అబ్దుల్లాహ్ గారి తండ్రి కీ.శే. మియా ఉమర్‌దీన్ గారు అదే పాఠశాలలో చదివేవారు. కాని వారు పై తరగతిలో చదివేవారు. నేను మొదటి తరగతిలో యుంటిని. నేను భుజించుటకు కూర్చొనగా వారు కూడ వచ్చిరి. వాస్తవానికి వారు ముస్లిములైనను నన్ను చూచి నీవు మాస్ (మాంసము) తింటున్నావా అని అనిరి. ఎందుకనగా ఆర్య ఉపాధ్యాయులు మాంసము తినుట హింస, అతి దుష్టమైన కార్యమని బోధించిరి. మాస్ అను పదమును నేను మొదటి సారి వారితో వినియుంటిని. అందుకే మాంసము అంటున్నారని నేను అర్థము చేసుకోలేక పోతిని. ఇది మాంసము కాదు కాలేయమని నేనంటిని. మాస్ అనగా మాంసమని వారనిరి. ఈ విధముగా మాస్ అను పదమును నేను మొదటి సారి వారి నోట వింటిని. మాంసమును తినుట చాలా దుష్టమైన కార్యము, దాని నుండి దూరముండవలెననే విధముగా వింటిని. సారాంశమేమనగా ఆర్య ఉపాధ్యాయులు ఇటువంటి విమర్శలు చేసేవారు, బాలలు ఇంటికి వచ్చి వారి విమర్శలు చేయుచున్నారని తెలిపేవారు. తుదకు ఈ విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరినది. ఏది ఏమైనప్పటికి జమాఅత్ త్యాగము చేసి ఒక ప్రాథమిక పాఠశాల స్థాపించవలెనని వారనిరి. ఇలా ప్రాథమిక పాఠశాల ప్రారంభమయ్యెను. మన జమాఅత్ చాలా గొప్ప లక్ష్యమును పొందినదని భావించబడెను. ఈ కాలములోనే మా బావ నవాబ్ ముహమ్మద్ అలీ గారు ప్రస్థానము చేసి ఖాదియాన్ వచ్చేసిరి. వారికి పాఠశాలల అతి ఉత్సాహము యుండెను. అందుకే వారు మాలియర్ కోట్లలో కూడ ఒక ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించియుండిరి. ఈ పాఠశాలను ప్రాథమికోన్నతగా మార్చవలెనని నా కోరిక అని వారనిరి." (అనగా ఖాదియాన్ దానిని) నేనక్కడ పాఠశాలను మూసి వేసి అదే సహాయమును ఇక్కడ చెల్లింతును. తద్వారా ఖాదియాన్‌లో ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటయ్యెను. తర్వాత కొంత నవాబ్ ముహమ్మద్ అలీ గారి ఆసక్తి, కొంత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారి ఉత్సాహము వలన ఇక్కడ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించబడెను. కనుక ఇక్కడ ఉన్నత పాఠశాల ప్రారంభమయ్యెను. ఇది నామమాత్రపు ఉన్నత పాఠశాలగా యుండెను. ఎందుకనగా ఇందులో బోధించేవారు ఇంట్రన్స్ ఉత్తీర్ణులైన వారుండిరి. బహుశా కొందరు ఇంట్రన్స్ అనుత్తీర్ణులైనవారు కూడ యుండిరి. కాని ఏదో ఒక రకంగా ఉన్నత పాఠశాల పేరు వచ్చెను. ఎకువ ఖర్చు చేసే స్తోమత జమాఅత్‌నకు లేకుండెను. ఆలోచన కూడ వచ్చే అవకాశము లేకుండెను. తుదకు ఒక సమయములో ప్రభుత్వము పాఠశాల, హాస్టల్ల నిర్మాణము వైపు అధిక దృష్టి సారించెను. కనుక పాఠశాల, హాస్టల్ల నిర్మాణము చేయువారికి ప్రభుత్వము సహాయము చేయుననే సమయము వచ్చెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) హయాంలో ఇది పాఠశాలతో పాటు హాస్టల్‌గా మారినది. క్రమ క్రమంగా సిబ్బందిలో నైపుణ్యత ఏర్పడినది. విద్యార్థులు చదువుకొనసాగిరి. మొదట 150 యుండగా తర్వాత 3,4 వందలైనారు. అనంతరం 7,8 వందలు కూడ అయినారు. సుదీర్ఘ కాలము వరకు ఈ సంఖ్య కొనసాగెను. 3,4 సంవత్సరములలో ఒక్కసారిగా ప్రగతి చెంది 8 వందల నుండి 17 వందలకు చేరుకొనెను. వెయ్యి కంటే ఎక్కువ అమ్మాయిల సంఖ్య అయినదని నేను విన్నాను. అనగా బాల, మాలికలను కలిపినచో మూడు వేల వరకు సంఖ్య చేరును. తర్వాత మదర్స అహ్మదియ్య, కళాశాల కూడ ఏర్పాటైనవి. నా గత పిలుపు వలన మదర్స అహ్మదియ్యలో కూడ విద్యార్థుల సంఖ్య పెరగడం మొదలైనది. 25, 30 విద్యార్థులు ప్రతి సంవత్సరం రావడం మొదలైనారు. ఈ పరంపర కొనసాగినచో మదర్స అహ్మదియ్య, కళాశాల విద్యార్థుల సంఖ్య 6,7 వందలకు చేరును. లేదా అంత కంటే ఎక్కువే అగును. ఈ విధముగా మనకు ప్రతి సంవత్సరం వంద



ముబల్లిఘ్‌లు లభింతురు. ఇంత మంది ముబల్లిఘ్‌లను సిద్ధము చేయనంత వరకు మనము ప్రపంచములో సరిగ్గా పని చేయలేము." (ఇది కనీస సంఖ్య. అల్లాహ్ తాలా కృపానుసారము ఇప్పుడు వందలలో అగుచున్నారు) నిస్సందేహముగా కళాశాలలో చదివేవారు కూడ కొందరు అహ్మదీయులైనారు. కాని వారు అరుదుగా భావించబడిరి. అతి కొందరు తప్ప గొప్ప పదవీదారులు, అధిక ఆదాయము అర్జించువారు జమాఅత్‌లో చాలా తక్కువే యున్నారు. ఒక వ్యాపారస్తులు సేట్ లబ్దుర్రహ్మాన్ హాజి అల్లాహ్ రఖా గారు మద్రాసి యుండిరి. కాని వారి వ్యాపారము కూడ క్షీణించెను. వారి తర్వాత షేఖ్ రహ్మతుల్లాహ్ గారు గడిచిరి. వారు తప్ప మరెవ్వరు గొప్ప వ్యాపారస్తులు మన జమాఅత్‌లో లేకుండిరి. ఏ ఉన్నత పదవి గల వ్యక్తి కూడ లేకుండెను. హజ్రత్ ఖలీఫా అవ్వల్ ఒక సారి నాతో ఇట్లనిరి. చూడు బాబు! సందేశహరులను ఆరంభములో పెద్ద వ్యక్తులు విశ్వసించరని ఖుర్‌ఆన్, హదీస్ ద్వారా తెలియును. కనుక మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేకపోవడం కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనము. ఒక్క ఈ.ఏ.సి. మన జమాఅత్‌లో లేడు. ఈ విధముగా ఇ.ఏ.సి (ఇది ప్రభుత్వ ఉద్యోగుల విధానములో అసిస్టెంట్ కమీష్నర్‌ను అందురు కావచ్చు) చాలా పెద్ద వ్యక్తిగా భావించబడేది." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. కానిప్పుడు చూడుము. ఈ.ఏ.సి.లు వీధులలో తిరుగుచున్నారు. వారి వైపు ఎవరు కన్నెత్తి కూడ చూడరు. ఒకప్పుడు మన జమాఅత్‌లో పెద్దవారు చాలా తక్కువ యుండిరి. తుదకు మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేడు. మన జమాఅత్ ఒక్క ఈ.ఏ.సి.ని కూడ భరించలేదని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ అనిరి."

(ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 27 పుట 150-153)

నేడు అల్లాహ్ కృపానుసారము ప్రపంచములో వందలాది పాఠశాలలు, కళాశాలలు జమాఅత్ నడుపుచున్నది. అల్లాహ్ కృపానుసారము ప్రపంచములోని వివిధ దేశములలో పెద్ద పెద్ద నిపుణులు, అధికారులు యున్నారు. అహ్మదీయులు దేశ పార్లమెంట్ సభ్యులుగా కూడ యున్నారు. విధేయతలో కూడ క్రియాశీలకంగా యున్నారు. ప్రాపంచికములోనే కాదు ఆధ్యాత్మికతలో కూడ ముందున్నారు. ఆఫ్రీకాలోని పలు దేశములలో కొందరు అహ్మదీయులు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించుచున్నారు. ఇది కూడ అల్లాహ్ శుభములలో ఒక శుభము. ఏ విధముగా అల్లాహ్ ప్రగతి అందించుచున్నాడు.

ప్రారంభ అహ్మదీయులు ఎదుర్కొన్న కఠినములను, చాలా ఆరంభ కాలములోని దైవానుగ్రహములను వివరించుచు వారిట్లనిరి. "ఒకప్పుడు అహ్మదియ్య జమాఅత్‌ను నలు వైపుల నుండి హింసించేవారు." "అహ్మదీయులను హతమార్చుట, వారి గృహములను దోచుకొనుట, వారి ఆస్తులను వశపరచుకొనుట, వారి స్త్రీలకు విడాకులు ఇవ్వకుండానే మరో చోట వివాహము చేయుట ధర్మబద్ధమే కాదు, పుణ్యకారణమని మౌల్వీలు తీర్పు నిచ్చిరి. (నేడు కూడ ఇది జరుగుచున్నది. కాని ఆ కాలములో చాలా బీదలుండిరి. చాలా కఠినముగా వ్యవహరించేవారు. ఈ వ్యవహారము మౌల్వీలతో ఎల్లప్పుడు జరగినది. నేటి వరకు కొనసాగుచున్నది. కాని ఆ కాలములో జమాఅత్ అతి తక్కువ వున్నందున కఠినము తారాస్థాయికి చేరి యుండెను. ఇట్లనిరి) తమ ఆశ, ఈర్ష్యలను పూర్తి చేసుకొనుటకు సాకులు వెతికే దుష్టులు, దురుద్ధేశులు ఈ తీర్పును పాటించడం మొదలు పెట్టిరి. (నికాహ్ చేసుకోకుండానే స్త్రీలను ధర్మబద్ధం చేసుకొనిరి. అనగా అహ్మదీయుల నుండి విడాకులిప్పించి తాము నికాహ్ చేయించుకొనిరి. ఇట్లనిరి.) "అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబబడుచుండిరి." (అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబడుచుండిరి.) "వారి ఆస్తులను బలవంతముగా వశపరచుకొనుచుండిరి. అనేకులు ఈ జగడమాడువారితో మోక్షము పొందే స్థితి కనిపించక విధి లేక ప్రస్థానము చేసేవారు. ప్రస్థానమునకు ఖాదియానే వారికి కనిపించేది. వారు ఖాదియాన్ రావడంతో అథితుల ఖర్చులు మరింత ప్రగతి చెందినవి." (పెరిగినవి. "అప్పుడు జమాఅత్ ఒక్క వెయ్యి రెండు వెయ్యిల వరకు ప్రగతి చెందెను. కాని వారిలో ప్రతి ఒక్కరు హింసకు గురయ్యేవారు". (జమాఅత్ సంఖ్య ఒక్క వెయ్యి రెండు వేల వరకు చేరి యుండెను. కాని ప్రతి ఒక్కరు శత్రువు హింసకు గురయ్యేది) "ఒక్క వెయ్యి రెండు వేల మంది అనుక్షణం తమ ప్రాణము, తమ గౌరవము, తమ ఆస్తి, తమ ధన రక్షణ వ్యాకులతలో యుండేవారు, దివారాత్రులు ప్రజలతో చర్చలు, వివాదములలో నిమగ్నమై యుండేవారు. ప్రపంచమంతటా ఇస్లాం ప్రచారము కొరకు వారు ధనము చెల్లించుట, ధర్మము నేర్చుకొనుటకు ఖాదియాన్ వచ్చేవారి కొరకు అథిత్య భారమును మోయుట, ఇంకా తమ పీడిత వలస సోదరుల ఖర్చులను భరించుట ఒక ఆశ్చర్యకరమైన విషయము." (ఈ చరిత్ర కూడ మనకు తెలిసియుండవలెను. సాధారణ విషయము కాదు) "వందలాది మంది రెండు పూటలు జమాఅత్ సంత్రంలో భోజనం చేసేవారు. పలువురు ఇతర నిరుపేదల అవసరముల ఏర్పాటు కూడ చేయవలసి వచ్చును. ప్రస్థానము చేసి వచ్చేవారి అధిక సంఖ్య, అధిక అథితుల వలన అథితి గృహము కాక ప్రతి ఒక్కరి గృహములో (ఖాదియాన్‌లో) అథితి గృహముగా మారేది." "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములోని ప్రతి గది శాశ్వత అథితి గృహముగా మారేది." (అనగా ప్రతి గదిలో కుటుంబము నివాసముండెడిది. అనగా ఒక్కొక్క గది ఒక్కొక్క కుటుంబమునకు లభించియుండెను. గృహముగా మారి యుండెను.) "అందులో ఎవరో ఒకరు వలసదారులు, కుటుంబము యుండెడిది. అనగా భారము మానవుని శక్తి కంటే మించి పెరిగి యుండెను. ఉదయించు ప్రతి ఉదయము తనతో క్రొత్త క్రొత్త ఆపదలను, క్రొత్త క్రొత్త బాధ్యతలను తీసుకొని వచ్చేది. అస్తమించు ప్రతి సాయంత్రము తనతో క్రొత్త క్రొత్త ఆపదలు, బాధ్యతలను తీసుకొని వచ్చును. కాని أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ మధురమైన గాలి అన్నిటిని కట్టెపుల్ల వలే మటుమాయము చేసేది. జమాఅత్ భవనములను పెకిలి వేయుదుమని హెచ్చరించిన మేఘములను కొద్ది సమయములోనే అల్లాహ్ కృప, దయ రూపంలో మారిపోయేది. వాటి ఒక్కొక్క చినుకు కురుస్తూ أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ద్వారా ధైర్యము కల్పించేది."

(దావతుల్ అమీర్ - అన్వారుల్ ఉలూమ్ సంపుటి 7 పుట 565, 566)

అనగా ఇంత కఠిన పరిస్థితిలో కూడ అల్లాహ్ మాకు సరిపోవును, పరిస్థితులు انشاءالله మారిపోవునని నమ్మకముండేది. నేడు కూడ పాకిస్తాన్‌లో ప్రత్యేకముగా ఇతర దేశములలో పరిస్థితులు ఇబ్బందికరముగా యున్నవి. అయినను అప్పటి భీకర స్థితి లేదు. ఆర్థికముగా కూడ మెరుగ్గా యున్నారు. ఇతర ఏర్పాట్లు కూడ అల్లాహ్ తాలా కృపానుసారము చాలా మెరుగ్గా యున్నవి. అల్లాహ్ శుభములు బహిర్గతమగుచున్నవి. అల్లాహ్ తాలా కృపానుసారము అహ్మదియ్యత్ ప్రపంచ కోణములకు వ్యాపించినది. ప్రస్థానము చేసి ఒక్క చోట ఏరడం లేదు. అహ్మదీయులు ప్రపంచములో వ్యాపించుచున్నారు. కొరత ఏర్పడినచో బయటకు వెళ్లగా అల్లాహ్ తాలా కృపానుసారము సౌకర్యములు కలుగుచున్నవి. కొన్ని ఆపదలు వచ్చినను أَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهُ ఆదుకొనును. నేడు కూడ మనకు ఆసరాగా నిలుచుచున్నది. ప్రపంచ నలు మూలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్రములు కొనసాగుచున్నవి. మనము అల్లాహ్‌తో స్మరించినచో అల్లాహ్ ఎన్నడు వీడలేదు, انشاءالله వీడడు కూడ. నిస్సందేహముగా త్యాగములు సమర్పించవలసి యుండును. అహ్మదీయులు అల్లాహ్ కృపానుసారము ఇచ్చుచున్నారు కూడ. కాని ప్రతి త్యాగము మనకు ఒక నూతన మార్గమును చూపును. అల్లాహ్ ప్రసాదించుటలో ఎలాంటి లోపము రానివ్వడు.

దైవ రక్షణ మహిమ గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. "దైవ రక్షణ ఉదాహరణలో భాగంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని ఒక సంఘటనను ప్రస్తావింతును. లా కాలెజ్ లాహెూర్ ప్రిన్సిపల్ కుంవర్ సేన్ తండ్రికి హజ్రత్ గారితో సత్సంబంధముండెను. ఎంత వరకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఎప్పుడైనా నగదు అవసరమున్నచో వారితో రుణము తీసుకునేవారు. (ఈ కుంవర్ సేన్ గారు హిందువులు.) వారికి కూడ హజ్రత్ గారి పట్ల ఎంతో అభిమానముండెను.

జీలం వాజ్యములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరపున వాదించాలని వారు తమ కుమారునికి టెలిగ్రామ్ పంపిరి. ఈ అభిమానమునకు కారణమేమనగా యవ్వనంలో వారు మరి కొందరు మిత్రులతో కలిసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట సియాల్కోట్‌లో నివాసముండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అనేక సంకేతములను చూచిరి. ఆ సంకేతములలో ఒక సంకేతము ఏమనగా ఒక రాత్రి వారు (అ) మిత్రులతో

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 15 SEP 2022 Issue No. 37.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

కలిసి నిద్రించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాత్రి నిద్ర లేచిరి. గృహములో ప్రమాదమున్నదని వారికి ఆలోచన కల్పించబడెను. మిత్రులందరిని లేపి గృహములో ప్రమాదమున్నది, కనుక బయటికి వెళ్లవలెనని అనిరి. నిద్ర వలన మీకు అనుమానము కలిగినదని మిత్రులందరు మరల నిద్రించిరి. కాని వారి ఆలోచన పెరిగినది. మరల మిత్రులను లేపి పై కప్పులో బెనికిన శబ్దము వచ్చుచున్నది. గృహమును ఖాళీ చేయాలని అనిరి. మీరు మా నిద్రను ఎందుకు పాడు చేయుచున్నారు. కొన్ని కట్టెలలో ఇటువంటి శబ్దము కీటకముల వలన వచ్చును. ఇది సాధారణ విషయమేనని మిత్రులనిరి. సరే మీరు నా మాట వినే బయటికి వెళ్లండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్టుదలతో అనిరి. తుదకు మిత్రులు విధిలేక బయటికి వెళ్లిరి. నా వల్లనే అల్లాహ్ ఈ గృహమును ఇంకా పడకుండా ఆపినాడని వారికి నమ్మకమున్నందున ముందు మీరు బయటికి వెళ్లండి తర్వాత నేను వస్తాను అనిరి. మిత్రులు బయటికి వచ్చిన తర్వాత వారు ఒక్క పాదము మెట్లపై పెట్టగానే పై కప్పు పడిపోయినది. చూడండి! పై కప్పు స్థితిని చూచి ఇది పడునని అర్థము చేసుకొనుటకు వారు ఇంజనీర్ కాదు. ఇంకా వారు బలవంతముగా ప్రజలను నిద్రలేపినంత వరకు పై కప్పు తన స్థానములో అలాగే యున్నది. వారు బయటికి వెళ్లనంత వరకు అది పడిపోలేదు. కాని వారు పాదము లేపగానే పై కప్పు పడిపోయినది. ఇదేదో అనుకోకుండా జరిగినది కాదు. రంక్షించే ఉనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను రక్షించదలచెను. అందుకే వారు బయటికి వచ్చిన తర్వాతనే అది కుప్పకూలినది. కనుక రక్షించు ఉనికి లక్షణమునకు ఇది సాక్ష్యము. అందుకు ఒక సజీవ సాక్షి గలదు."

(హస్తి బారీ తాలా – అన్వారుల్ ఉలూమ్ సంపుటి 6 పుట 324,325)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ చూపిన మరో సంఘటనను ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ప్రస్తావించేవారు. ఒక సారి నేను అమృత్సర్ నుండి బటాలాకు వచ్చుటకు టాంగాలో ఎక్కినాను. ఒక భారీ శరీరము గల హిందువు కూడ నాతో టాంగాలో కూర్చొనెను. అతడు నా కంటే ముందు టాంగాలో కూర్చున్నాడు. తన సౌకర్యము కొరకు తన పాదములను మంచిగా చాపినాడు. తుదకు నేను కూర్చొనే ముందటి చోటును కూడ ఆక్రమించుకొనెను. (అందులో కూడ ఆటంకము కలిగించెను) కనుక (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి) నేను చాలా కొద్ది స్థలములో కూర్చున్నాను. ఆ రోజులలో వ్యక్తి స్పృహ కోల్పోయే స్థితిలో ఎండ తీవ్రముగా పడుచుండెను. నన్ను ఎండ నుండి రక్షించుటకు అల్లాహ్ (ఏమి చేసినాడనగా) ఒక మేఘమును పంపెను. అది టాంగాపై నీడ పరుచుచుమా వెంట బటాలా వరకు వచ్చెను. ఈ దృశ్యమును చూచి మీరు అల్లాహ్ సమీపులుగా కనిపించుచున్నారని ఆ హిందువు అనెను."

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 534,535)

మానవుడు ఆశ్చర్య పడే విధముగా అల్లాహ్ తన దాసులతో వ్యవహరించును. కాని ఆరాధన అనే నిబంధన గలదు. ఇటువంటి వ్యక్తి అంతము తప్పక శుభమగును. బాహ్యముగా అతడు ప్రాపంచిక వ్యక్తుల దృష్టిలో అవమానమును ఎదుర్కొనును. కాని తుదకు అతడు సత్కారము పొందును. బాహ్యముగా అతడు నిందకు గురికావచ్చును. కాని తుదకు అతడు సత్కార్యుడని తేలును. ఒక రకంగా అతని ఆరంభము ఆరాధన కాగా అతని అంతము సహాకారమగును." అనగా అల్లాహ్ సరియైన దాసుడై అతన్ని ఆరాధించినచో, అతని దాసునిగా యున్నచో అల్లాహ్ సహాయము వెంట యుండును. అల్లాహ్ తాలా ప్రతి దుష్టమునకు వ్యతిరేకముగా సహకరించును.

తన శిశువులపై మంచి ప్రభావము వేయుట, సత్కార్యములను పంచి పెట్టుట, శిశువుల శిక్షణ, మానవత్వము పట్ల కలత విషయములో ఒక సాధారణ బోధకుడు, అల్లాహ్ పంపిన అవతారుని మధ్య చాలా వ్యత్యాసముండును. దీనిని ఒక ఉదాహరణతో వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. హజ్రత్ మున్షి అహ్మద్ జాన్ లుధ్యానా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయక ముందే మృతి చెందిరి. కాని వారి ఆధ్యాత్మిక కాంతి చురుకుగా వున్నందున ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇట్లు వ్రాసిరి.

అనగా మా లాంటి రోగుల చూపు మీపైనే యున్నది. మీరు అల్లాహ్ కొరకు మసీహ్ (వైద్యులు) కాగలరు.

వారు (అనగా మున్షి అహ్మద్ జాన్ గారు) తమ సంతానమునకు ఉపదేశించిరి. నేనిప్పుడు మరణించుచున్నాను. కాని మిర్జా గారు ఒక ప్రకటన తప్పక చేయుదురను విషయమును మంచిగా గుర్తుంచుకొనుము. మిర్జా గారిని తప్పక స్వీకరించవలెని నేను మీకు మరణాదేశమిచ్చుచున్నాను. అనగా వారింత స్థాయి ఆధ్యాత్మిక మహాపురుషులై యుండిరి. వారు 12 సం॥ల వరకు తమ బోధకుని సేవలో ఎద్దుతో నడిచే గిర్ని నడిపిరి." (బోధకుడు ఎద్దు స్థానమున వీరిని పెట్టినారు కావచ్చును.) "12 సం॥ల వరకు అతని కొరకు పిండి పట్టిరి. అప్పుడు వారు ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి." (అనగా 12 సం॥ల వరకు ఎద్దు వలె గిర్నిలో పిండి పట్టిన తర్వాత వారికి ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి.) ఇట్లనిరి. "అప్పుడు ఆధ్యాత్మికులనబడేవారు (ఆ కాలపు గురువులు, ఆధ్యాత్మికులనేబడే వారు) కూడ ప్రజలకు ఆధ్యాత్మిక విషయములు బోధించుటకు చాలా లోభితనముతో వ్యవహరించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ విషయములన్నిటిని ప్రపంచమునకు చెప్పడమే కాకుండా వారి కంటే వేల రెట్లు అధికముగా చెప్పిరి. ప్రజలకు తెలియని విషయములు చెప్పిరి. ఈ విధముగా విద్యలను వారు ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. కాని హదీసులలో తెలిపినట్లు ప్రపంచము వాటిని గౌరవించలేదు.

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 25 పుట 23,24)

ప్రపంచమును సవరించి, అల్లాహ్‌కు చేరువగా చేయుచుటకు పంపిన వ్యక్తులతో సాధారణ, బాహ్య స్థితిలో బోధకులైన వారు వ్యక్తులు పోటీ పడలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఇట్లు ఉపదేశించిరి. "అల్లాహ్ అతని సృష్టిలో ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమానురాగ, అభిమాన బంధమును మరల ఏర్పాటు చేయుటకు అల్లాహ్ నన్ను నియమించెను."

వారిట్లనిరి. "ప్రపంచ తెర నుండి కనుమరుగైన ధార్మిక సత్యములను బహిర్గత పరచుటకు, మానసిక అంధకారముల క్రింద నలిగిపోయిన ఆధ్యాత్మికతను చూపుటకు."

ఇట్లనిరి. "అన్నిటి కంటే కాంతివంతమైన దైవ ఏకత్వమును ఆన్యారాధన కలుషితము నుండి పవిత్రము చేసి ప్రపంచములో మరల శాశ్వతముగా నాటుటకు."

(లెక్చర్ లాహోర్ – రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 180)

బైఅత్ హక్కును చెల్లించుచు అల్లాహ్‌తో సరియైన సంబంధము ఏర్పాటు చేసుకొనుటకు అల్లాహ్ మనందరిని అనుగ్రహించుగాక! ధార్మిక సత్యములను గుర్తించి వాటిని అమలు చేయువారమగుదుము గాక! ఆధ్యాత్మికతలో ప్రగతి చెందువారమగుదుము గాక! నిజమైన దైవ ఏకత్వముతో కాంతిని పొందువారమగుదుము గాక! అల్లాహ్ ప్రపంచమును కూడ దీనిని గురించే అనుగ్రహమివ్వుగాక! ప్రత్యేకముగా ముస్లిం సమాజము కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కలతను, బాధను గ్రహించుచు వారి బైఅత్‌లో చేరు అనుగ్రహము కల్గించుగాక! (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz